నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

బుధవారం 24 మే 2023 1

పెద్దంపేట గ్రామంలో కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం పెద్దంపేట గ్రామంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వ హించారు. మావోయిస్టుల సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడారు. అభివృద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి విక్రయాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహదేవ్‌పూర్ పోలిస్ సిబ్బంది సిఆర్పిఎఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడల్లో మండల జట్టుకు ప్రథమ స్థానం

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో గోవిందరావుపేట మండలానికి చెందిన కబడ్డీ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండల జట్టు కబడ్డీలో అద్భుతంగా రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండల జట్టును అభినం దించారు. వాలీబాల్ క్రీడల్లో కూడా మండల క్రీడాకారులు ఫైనల్‌కు వెళ్లి సత్తా చాటుతారని తెలిపారు. యాలం ఆదినారాయణ, కనకయ్య, ములుగు జిల్లా కబడ్డీ క్రీడా అసోసియేషన్ సభ్యులు చింత కృష్ణ ఉన్నారు.

రుణాల్లేవ్... దరఖాస్తుల్ని పట్టించుకోరు !

నవతెలంగాణ - శాయంపేట

చిన్నబోతున్న 'కుటీర పరిశ్రమలు'
ప్రోత్సాహకాలు లేక నిర్వాహకుల ఇక్కట్లు
ప్రయివేట్ అప్పలతో ఆర్థికభారం
సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆదుకోవాలని వేడుకోలు

పక్క ఫొటోలో కన్పిస్తున్న మహిళ పేరు దాసరి కల్పన. హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్ర వాసి. పర్యావరణ పరిరక్షణ కోసం మాన్ ఓవెన్ బ్యాగ్ (జ్యూట్ బ్యాగ్) లు తయారీ పరిశ్రమ నెలకొల్పడానికి సిద్ధపడింది. డీఆర్‌డీఏ అధికారులు కుటీర పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇస్తామని, సబ్సిడీ రుణాలు అందజేస్తామని ఆర్భాట ప్రకటనలు చేస్తుండడంతో పరిశ్రమ నెలకొల్పడానికి రుణాలకు దరఖాస్తు చేసుకుంది. అధికారులు స్పందించకపోవడంతో తన దగ్గరున్న రూ.10 లక్షలతోపాటు, మరో రూ.10 లక్షలు ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్ప తెచ్చి రూ.20 లక్షలతో హైదరాబాద్ డీలర్ వద్ద జ్యూట్ బ్యాగుల తయారీ పరిశ్రమ నెలకొల్పింది. జ్యూట్ బ్యాగుల తయారీ ముడిసరుకు చెన్నై నుండి ఆర్డర్ పై తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు కరువై ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దుస్థితి నెలకొంది.



మహిళల స్వయం సమద్ధి కోసం కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుంటే సబ్సిడీ రుణాలు అందజేస్తామని డీఆర్డీఏ అధికారులు ఆర్భాటంగా ప్రచారాలు చేస్తున్నారే తప్ప ఆచరణలో ఎక్కడా కూడా అమలు చేయని పరిస్థితి. వేడినీళ్లకు చన్నీళ్ల తోడు అన్న చందంగా స్త్రీ నిధి నుండి రూ.3 లక్షల రుణం ఇప్పించాలని దరఖాస్తు చేసుకున్నా అధికారులు మొండి చేయి చూపుతున్నారు. గత్యంతరం లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చి పరిశ్రమ నెలకొల్పి పర్యావరణ పరిరక్షణ కోసం జ్యూట్ బ్యాగులు తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. కాగా జూట్ బ్యాగులతో పర్యావరణ పరిరక్షణ ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణకు భంగం వాటిల్లుతోందని, జూట్ బ్యాగులు వినియోగించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

స్త్రీనిధి రుణాలు చెల్లించడంలో మొండి చేయి : కల్పన, మహిళ



జూట్ బ్యాగుల తయారీ పరిశ్రమకు సబ్సిడీ రుణాలు అందకపోవడంతో, ముడి సరుకుల కోసం స్త్రీ నిధి నుండి 3 లక్షల రుణాలు చెల్లించాలని నవంబర్ 17న ఐకెపి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నా. అధికారులు చెప్పిన అన్ని రకాల పత్రాలతో దరఖాస్తు చేశా. ఇప్పటివరకు రుణం మంజూరు చేయలేదు. పరిశ్రమ నెలకొల్పగానే డీఆర్‌డీఏ అధికారులు, డీపీఎం అనిల్ కుమార్ సందర్శించి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. రుణాలు మాత్రం ఇప్పించలేదు. అలాగే జ్యూట్ బ్యాగుల తయారీ పరిశ్రమ కోసం పీఎంఈజీపీకి దరఖాస్తు చేశా. ఈ పథకంలో 40 శాతం వర్కింగ్ క్యాపిటల్ ఉండగా, 60 శాతం రుణాలు చెల్లిస్తారు. రూ.10 లక్షల రుణాలు మంజూరు చేసినా తమకు వెసులుబాటు కలుగుతుంది. తక్కువ వడ్డీ కావడంతో పరిశ్రమను అభివద్ధి చేసి మహిళా కూలీలకు కూడా ఉపాధి కల్పించొచ్చు. ఈ పరిశ్రమ ద్వారా కిలో జ్యూట్ బ్యాగులు ప్రింటింగ్ తో సహా రూ. 220కి సప్లై చేస్తున్నామని, క్యారీ బ్యాగులు కిలో రూ. 200 కు ఆర్డర్ పై సప్లై చేస్తున్నట్లు కల్పన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జూటు బ్యాగ్ తయారీ కుటీర పరిశ్రమకు సబ్సిడీ రుణాలు అందించి తమకు చేయూతనివ్వాలని కోరుతున్నాం.





సివిల్స్‌లో 'శ్రీ సాయి హర్షిత్'కు 40వ ర్యాంకు

మండల, గ్రామ ప్రజా ప్రతినిధుల హర్షం

నవతెలంగాణ-చిట్యాల

జయశంకర్-భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గుంటూరుపల్లి గ్రామానికి చెందిన శాఖమూరి శ్రీ సాయి హర్షిత్ సివిల్స్‌లో ఆల్ ఇండియా లెవెల్‌లో 40వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచి తన ప్రతిభ చాటి మండల కీర్తిని చాటాడు. మంగళవారం శాఖ మూరి శ్రీసాయి హర్షిత్‌ను మండల, గ్రామ ప్రజాప్రతి నిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. కాగా శ్రీ సాయి హర్షిత్ గుంటూరు పల్లి గ్రామానికి చెందిన శాఖ మూరి పద్మజ అమర్ దంపతులకు రెండవ కుమారుడు. పదవ తరగతి వరకు వరంగల్ పబ్లిక్ స్కూల్‌లో చదివాడు. హైదరాబాద్‌లోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ విద్య పూర్తి చేసుకున్నాడు. అనంతరం బిట్స్ పిలాని రాజస్థాన్‌లో బీటెక్ పూర్తి చేసినట్లు బంధువులు తెలిపారు. అనంతరం సివిల్స్‌పై దృష్టి సారించిన శ్రీ సాయి హర్షిత్ కష్టపడి చదివి 2022 యూపీఎస్సీ ఫలితాల్లో ఫస్ట్ అటెంప్ట్ లోనే ఆల్ ఇండియా 40 ర్యాంకు, తెలంగాణ రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంక్ సాధించి మండల,గ్రామ కీర్తిని చాటినట్లు పలువురు హర్షం వ్యక్తం చేశారు. చిన్న వయసులో సివిల్స్ లో ర్యాంకు సాధించిన శ్రీ సాయి హర్షిత్ ను తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రీ సాయి హర్షిత్ కు అభినందనలు తెలిపారు.

పైడాకుల అశోకక్ పదవీ స్వీకారోత్సవానికి

వేలాదిగా తరలిరావాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పైడాకుల అశోక్ పటేల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వేలా దిగా తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలడుగు వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రా మానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి కుమారుడు పైడాకుల అశోక్ నేడు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయడం యావత్తు మం డలం గర్వించదగ్గ విషయమని అన్నారు. కృష్ణమూర్తి కూడా ఒకప్పుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నో విజ యాలను పార్టీకి అందించారని అన్నారు. తండ్రి దోవలో నడిచిన కొడుకు అశోక్ పటేల్ కూడా కాంగ్రెస్ పార్టీ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేస్తున్నారని అన్నారు. ఆ కషి ఫలితమే నేడు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా లభించిన అరుదైన గౌరవమని అది మన అందరికీ గర్వకారణమని అన్నారు. బుధవారం ములుగులో ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో జరిగే ప్రమాణ స్వీకారం మహెూత్సవానికి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వేలాదిగా తరలివెళ్లి బైక్ ర్యాలీతో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వైద్యసేవలు అందుబాటులోకి తేవాలి

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రభుత్వం మంజూరు చేసిన పల్లె, బస్తీ దవఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌లు త్వరగా పూర్తిచేసి నిర్దేశిత వైద్య సేవలను ప్రజలకు అందుబాటు లోకి తేవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి వైద్య శాఖ ఉన్నత శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు, వైద్య, ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలలో ప్రజలకు అం దుతున్న వైద్య సేవలపై ఆయన సమీక్షించి మాట్లాడారు. గర్భిణీల్లో అనేమియా సమస్య పరిష్కరించేందుకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం అమలులో ఉందన్నారు. మొదటి దశలో రాష్ట్రవ్యాప్తంగా 9జిల్లాలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసామని, మిగిలిన 24 జిల్లాలకు విస్తరిస్తున్నామని అ న్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల సందర్భంగా కెసి ఆర్ న్యూట్రిషన్ కిట్ పథకం లాంచ్ చేయాలని తెలిపారు. కెసిఆర్ కిట్ పథకం వల్ల ఎంఎంఆర్, ఐఎంఆర్ రేట్ల నియం త్రణలో దేశంలో 3వ స్థానంలో నిలిచామని అన్నారు. 100 శాతం ఇన్స్టిట్యూషన్ డెలీవరిలు జరుగుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అఅన్నరు. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 2038 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ లను మంజూరు చేశామని, 422 సబ్ సెంటర్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మరో 177 పనులు చివరి దశలో ఉన్నాయని , 610 నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధుల సమస్య లేనందున త్వరితగతిన 766 సబ్ సెంటర్ల టెండర్ల ప్రక్రియ ఫైనల్ చేసి పనులు ప్రారంభించాలని, సబ్ సెంటర్ లను త్వరితగతిన వేగంగా నిర్మించి ప్రజలకు అం దుబాటులోకి తీసుకొని రావాలని ఆదేశించారు. జిల్లాలకు నూతనంగా మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలు, బస్తీ దవఖానాలు, పల్లె దవాఖానాలు, డయాగ్నోస్టిక్ హబ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 3208 పల్లె దవాఖానాలకు గాను ఇప్పటికే 2995 మైల్డ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను నియమించామని, ప్రస్తుతం ఖాళీగా ఉన్న 211 పోస్టులను జిల్లా స్థాయిలో భర్తీ చేయాలని తెలిపారు. 80 పనిదినాలు లో రాష్ట్రవ్యాప్తంగా కోటిన్నర మంది ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా కంటి పరీక్షలను విజయవంతంగా నిర్వహించినం దుకు కలెక్టర్లను, వైద్య సిబ్బందిని అభినందించారు. రాష్ట్రంలో 1.5 కోట్ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21.4 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్, 17.08 లక్షల మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ పంపిణీ చేశామని తెలిపారు. సిపిఆర్ శిక్షణ పై వైద్యాధికారులు శ్రద్ధ వహించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 15 రోజుల పాటు తీవ్రమైన ఎండలు ఉంటాయని, వడదెబ్బ బారిన ప్రజలు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ నిర్మాణ పనులకు త్వరగా టెండర్ పూర్తి చేసి ప్రారంభిస్తామని, ఇటీవలే 6 మైల్డ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ ని భర్తీ చేశామని, వారం రోజులలో మిగిలిన 20 ఖాళీలు భర్తీ చేసి పల్లె దవఖానాలు ప్రారంభించి ప్రజలకు సేవలు అందిస్తామని పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సబ్ సెంటర్ల పనులు పూర్తి చేయాలి : కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు



సబ్ సెంటర్ల నిర్మాణ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి మంత్రి తన్నీరు హరీష్ రావు రాష్ట్రస్థాయి వైద్య శాఖ ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్‌లు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో సమావేశం నుండి జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య పాల్గొనగా మంత్రి దిశానిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ సకాలంలో గర్భిణి స్త్రీలకు అందే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ సెంటర్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్యసంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎండ దెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా ప్రజలందరు ఎండ దెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవల పై మంగళవారం జిల్లాల కలెక్టర్లతో ఉన్నతాధికారులతో కలిసి వీడియో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. జనగామ జిల్లా నుంచి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పంపిణీ కోసం జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలని, న్యూట్రిషన్ కిట్లు అందించే పరికరాల నాణ్యతను ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని, గర్భిణీ స్త్రీలు అధిక సమయం వేచి చూడకుండా త్వరగా కార్యక్రమాన్ని జరిగేలా ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆదేశించారు. డీఎంహెచ్ఓ ప్రశాంత్, డీఆర్‌డీఎ పీడీ రాంరెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణా కర్‌రావు, డాక్టర్ రవీందర్ గౌడ్, ఉప వైద్యాధికారులు డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ భాస్కర్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ ఈఈ లు చంద్రశేఖర్, హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య సేవలు అందుబాటులోకి తెస్తాం : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్



వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలియజేసారు. మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మంత్రి తన్నీరు హరీష్ రావు జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక మాట్లాడారు. జిల్లాలో సబ్ సెంటర్‌లు పూర్తి కావస్తున్నాయన్నారు. కంటివెలుగు కార్యక్రమం వేగవంతంగా చేపడుతున్నామని అన్నారు. మెడికల్ కళాశాల పనులు పర్యవేక్షిస్తున్నామని, హాస్పిటల్, హాస్టల్ నిర్మాణ పనులు పూర్తిచేయుస్తున్నట్లు వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... 30కి పైగా అస్టెంట్ ప్రొఫెసర్ లను నియమించామన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదైతున్నందున ఉపాధిహామీ కూలీలకు షేడ్ నెట్స్ వేయించాలని, తాగునీరు, వైద్య శిబిరం ఏర్పాటు చేయించాలన్నారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్స్ వెంట ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డీఎంహెచ్ఓ హరీష్‌రాజ్, జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, ఉప వైద్య అధికారులు అంబరీష, ఉమా గౌరీ, కంటి వైద్య నిపుణులు సత్యనారాయణ, డాక్టర్ సుధీర్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు ఉమ మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలను కాపాడుకుంటా..

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో
ఎమ్మెల్యే గండ్ర, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ జ్యోతి

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. మంగళవారం మండలంలోని చేల్పూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ... రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన నాటి నుంచి గణపురం మండలంలోబ అనేక అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టామని అన్నారు. గ్రామాల వారిగా ఏ విధమైన బేధాలు లేకుండా నిధులను మంజూరు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. రైతులకు నీళ్ళు, కరెంటు పుష్కలంగా అందు బాటులో ఉందని రైతులు కడుపు నిండా భోజనం చేస్తున్నారన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇచ్చే నిధులు మహిళల పేరు మీద ఇస్తున్నామన్నారు. రైతులకు ఏ తంటా లేకుండా కాంటా పెట్టి ధాన్యం కొను గోలు చేస్తుందన్నారు. నూకలు తినమన్న బీజేపీ నాయకులకు చుక్కలు చూపించాలన్నారు. 56 లక్షల ఎకరాల్లో యాసంగి పంట ఉందని, బోరు బావుల వద్ద 24 గంటల కరెంటు ఉందన్నారు. కాంగ్రెస్,బీజేపీలు ప్రజలను గాలికొదిలి స్వార్థం కోసం పని చేస్తున్నాయన్నారు. పీఏసీఎస్ చైర్మన్లు గండ్ర సత్యనారాయణ రెడ్డి, పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు రజిత సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పోట్ల నగేష్ సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, మామిడి రవి, ఎంపీటీసీలు శివ శంకర్ గౌడ్, మంద అశోక్‌రెడ్డి, సుధర్మ మలహల్రావు, చెన్నూరి రమాదేవి మధుకర్, నాయకులు మోతే కరుణాకర్ రెడ్డి, వడ్లకొండ నారాయణ గౌడ్ ఉప సర్పంచ్ అశోక్, పోతర్ల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి

గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని చేల్పూర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ... గణపురం మండల ఆర్‌ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూ నిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్‌ఎంపీల సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి వారికి శిక్షణ ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఆర్‌ఎంపీలు విద్యాసాగర్, సుధాకర్, దౌడు రమేష్, కర్రు రఘుపతి, శంకర్, అరుణ్ రమేష్, జన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



జూన్ 7న ములుగు జిల్లాకు కేటీఆర్ రాక

ములుగు జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్

నవతెలంగాణ - ములుగు

జూన్ 7న ములుగు జిల్లాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ మంగళవారం ప్రాథమిక ఏర్పాట్లను పరిశీలించారు. ములుగు పట్టణంలో తంగేడు ప్రదేశంలో జరిగే భారీ బహిరంగ సభకు మంత్రి కేటీఆర్ ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. ములుగు నియో జకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు. అదే రోజు ములుగు పట్టణ సమీపంలో నిర్మించిన పార్టీ కార్యాలయానికి అలంకరణ విషయంలో నాయకులకు సూచనలు చేశారు. ములుగు నియోజకవర్గ పార్టీ కార్యాలయాన్ని కూడా మంత్రి ప్రారంభిస్తారని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులతో కలిసి, తంగేడు గ్రౌండ్‌లో సభ స్థలిని పరిశీలించి హెలిప్యాడ్, బహిరంగ సభా స్థలం, పార్కింగ్ స్థలాలను స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ములుగు నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన మరిన్ని నిధులు, అవసరాల గురించి పార్టీ నాయకులతో చర్చించారు. కేటీర్ పర్యటన సందర్భంగా అధికారులు, పార్టీ శ్రేణులకు అంశాల వారీగా బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, ఏటూరునా గారం మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, మంగపేట మండల ఇన్‌చార్జి తుమ్మ మల్లారెడ్డి, ములుగు నియోజకవర్గ యువజన ఇన్‌చార్జి కోగిల మహేష్, ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షుడు పోరిక విజయరాం నాయక్, కందకట్ల శ్రీనివాస్,ఎండి ఖాజాపాషా, వేల్పూరి సత్యనారాయణ, ములుగు మండల యువజన విభాగం అధ్యక్షులు బై కానీ సాగర్ మల్లంపల్లి ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్ ఎంపీటీసీ, సమ్మయ్య, రాంబాబు, మంగపేట సోషల్ మీడియా కన్వీనర్ శ్రీహరి పాల్గొన్నారు.

నిబంధనలకు మించి తరుగు తీస్తే చర్యలు

వరంగల్ పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్





నవతెలంగాణ-వరంగల్

ధాన్యం తూకం విషయంలో ప్రభుత్వ నిబంధనలకు మించి తరుగు తీస్తే సదరు రైస్ మిల్లుపై చర్యలు తీసు కుంటామని వరంగల్ పోలిస్ కమిషనర్ రైస్ మిల్ యాజ మాన్యానికి సూచించారు. ధాన్యం తూకంగా అంశానికి సంబంధించి రైస్ మిల్ అసోసియెషన్ సభ్యులతో మంగళవారం పోలిస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్, జనగామ, హనుమ కొండ జిల్లాలకు చెందిన రైస్‌మిల్ అసోసియేషన్ సభ్యులతో కలిసి రైస్ మిల్ యాజమాన్యం తీరుపై చర్చించారు. అనంతరం పోలిస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ధాన్యం తూకం విషయంలో పోలిస్ జోక్యం ఉంటుందన్నారు. కొద్ది రోజులుగా ఐకేపీ కేంద్రాల నుండి మిల్లులకు తరలించిన ధాన్యం తూకంలో ఎక్కువ మొత్తంలో తరుగు తీయడం సరికాదని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తరుగు తీయాలన్నారు. సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. రైసు మిల్లుల యాజమాన్యంపై కేసులను నమోదు చేసి ఇబ్బందులకు గురి చేయడం పోలీసుల లక్ష్యం కాదని అన్నారు. వచ్చిన నష్టాన్ని రైతుల నుండి వసూళ్ళు చేయొ ద్దని, రైతులు ఇచ్చిన ఫిర్యాదులపైనే కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మిల్లులో జరుగుతున్న కార్యకలపాలపై రైతుల నుండి ఫోటోలు, వీడియో దృశ్యాలు అందుతు న్నాయని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా రైస్ మిల్లుకు తరలించవద్దని, ఐకేపీ కేంద్రాల్లో తూకం అనంతరం ధాన్యం బస్తాలను లారీల్లో మాత్రమే రైస్ మిల్లులకు తరలిం చాలని అన్నారు. వీలైనంత వరకు కోసిన ధాన్యాన్ని శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపిలు జితేందర్ రెడ్డి, తిరుమల్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ తో పాటు వరం గల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట సంపత్కుమార్, హనుమకొండ జిల్లా అధ్యక్షు లు ఎర్రబెల్లి వెంకటేశ్వర్రావు, జగన్, రాష్ట్ర ఉపాధ్య క్షుడు అంజయ్య, జనగాం జిల్లా అధ్యక్షడు జయ హరితో మిల్లు యజమానులు పాల్గోన్నారు.

వడ్ల కొనుగోలులో దోపిడీని అరికట్టాలి

తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-వేలేరు



అకాల వర్షాలు రాబోతున్నాయని, రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్లు, మిల్లర్లు కలిసి రైతులను దోపిడీకి గురి చేస్తున్నారని, వెంటనే దోపిడీని అరికట్టాలని తెలంగాణ ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక జిల్లా నాయకులు బొట్ల చక్రపాణి అన్నారు. వేలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాసంఘాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో చక్రపాణి పాల్గొని మాట్లా డారు. ప్రభుత్వం వెంటనే వడ్ల కొనుగోలు వేగవంతం చేసి రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కొనుగోలు సందర్భంగా క్వింటాకు రూ.5 కిలోలు తరుగు పేరుతో, అలాగే మిల్లుకు పోయిన తర్వాత మిల్లర్లు 8కిలోలు తరుగు పేరుతో తీస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్ల కొనుగోలు సందర్భంగా ఐకేపీ సెంటర్లు, మిల్లుల దగ్గర జరిగే దోపిడీని జిల్లా అధికారులు అరికట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాలలో మంచినీరు, టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, పనిముట్ల కిరాయి డబ్బులు, కొలతలు లేకుండా కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఉపాధి హామీ కూలి డబ్బులను తక్షణ మే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయ కులు సారా వెంకటేష్, ఏం రాజు, ఏ శ్యాము, ఏ.వెంకటేష్, బంక శ్రీనివాస్, బాణాల సుధాకర్, కొయ్యడ శంకర్, జోగు శంకర్, తిరుపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అజంజాహి మిల్లు కార్మికులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆజంజాహి మిల్లు కార్మికులకు మిల్లు స్థలంలో ఇంటి స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందని కార్మిక సంఘ నాయకులు అన్నారు. మంగళవారం అఖిల కార్మిక సంఘాల సమావేశం సిఐటియు జిల్లా నాయకుడు ఇనుముల శ్రీనివాస్ అధ్యక్షతన ఎల్బీనగర్ లోని ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కష్ణ, సిఐటియు జిల్లా నాయకుడు నాగపురి వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రమేష్, ఏఐసిటియు రాష్ట్ర నాయకుడు నర్రా ప్రతాప్, బిఎం ఎస్ జిల్లా నాయకుడు మచ్చ రాజు, ఏఐఎస్టియు నాయ కులు కొండన్న, శ్యామ్, సంజీవ మాట్లాడుతూ మిల్లు స్థలం లోనే కార్మికులకు పట్టాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్న ప్పటికీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే కార్మికులను మోసగించి నగరానికి 30 కిలోమీటర్ల దూరంలోని మడిపల్లిలో ప్లాట్లు ఇస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఆజంజాహి మిల్లు కార్మికులకు ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలియజేయుటకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు. జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి, యువజన, మహిళా, ప్రజా సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీకి పలిమెల జట్టు ఎంపిక



నవతెలంగాణ-పలిమెల
సీఎం కప్-2023 పోటీల్లో భాగంగా కబ్బడిలో జిల్లాస్థాయిలో పలిమెల మండలం ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఖో-ఖోలో పలిమెల మండలం జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో గెలిచింది. కాగా పలిమెల మండల క్రీడాకారులకు ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి మంగళవారం అభినందనలు తెలిపారు. క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో రాణించాలని ఆకాంక్షించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-వెంకటాపురం
మండల పరిధిలోని 18 పంచాయతీ ల్లో ఉన్న 19 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే పొందెం వీరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు,ఎంపీపీ చెరుకూరి సతీష్, వైఎస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, తహశీల్దార్ నాగరాజు, ఎంపీటీసీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఆవిష్కరణ



నవతెలంగాణ-భూపాలపల్లి
జిల్లా లో పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, సామాజికవేత్తలు, తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం పుస్తకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర ప్రణాళిక శాఖ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ముద్రించిన తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023 పుస్తకమును జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పుస్తకం నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు , మేధావులకు, విద్యావేత్తలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్, వివిధ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పుస్తకం ద్వారా ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యత పథకాల కార్యక్రమాల పూర్తి సమాచారాన్ని విశ్లేషిస్తుందని, రాష్ట్రం సాధించిన ప్రధాన విజయాలను ప్రముఖంగా పేర్కొనడం జరుగుతుందని, ప్రభుత్వ పాలనకు పారదర్శకత కల్పించడంతోపాటు బంగారు తెలంగాణ సాధనకు భవిష్యత్ మార్గాల కై సమగ్రమైన అధ్యయనం చేసే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. 311పేజీలు ఉన్న ఈ పుస్తకం ధర రూ.150 కే అందించనున్నట్లు తెలిపారు. ఈ రోజు నుంచి ముఖ్య ప్రణాళిక అధికారి జయశంకర్ భూపాలపల్లి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సామ్యూల్, ఉప గణాంక అధికారులు శ్రీమతి అలివేణి, శ్రీమతి కె.మహిన ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి
అవార్డు గ్రహీతను వెలమ సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. గోదావరిఖని ఓపెన్ కాస్ట్ 5లో ఈసీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న పోలాడి శ్రీనివాసరావు మేడే సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్నారు. ఇందుకు హర్షం చేస్తూ తన స్వగ్రామమైన భూపాలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో (గోపయ్య పల్లి) లో వెలమ సంఘం నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలాడి పూర్ణచందర్ రావు, జక్కరాజు నారాయణరావు, బండ శ్రీధర్ రావు, రంగారావు, ప్రకాష్ రావు, సమ్మ రావు, దేవేందరావు, పూర్ణచందర్ రావు,వెంకటేశ్వరరావు, కాశినేని రాజేశ్వరరావు, యం. రవీందర్‌రావు, జగ్గారావు ,వసంతరావు, ప్రేమ్ సాగర్‌రావు, శ్యాంసుందర్‌రావు, శ్రీనివాసరావు, ఎంపీటీసీ మహిపాల్ రెడ్డి, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ హేమ నాయక్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి కార్యదర్శుల పాలాభిషేకం



నవతెలంగాణ-మల్హర్‌రావు
మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రజా పరిషత్ కార్యాలయం ఆవర ణలో మండలంలోని అన్ని గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భం గా కార్యదర్శులు మాట్లాడారు. సోమవారం జరిగిన ఉన్నతాధికారుల సమా వేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ క్రమబద్ధీకరిస్తామని, త్వరలో కమిటీ వేసి రెగ్యులరైజ్ చేస్తామని చెప్పడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులు హర్షం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, కోశాధికారి సాయి చరణ్ మరియు రాజు, వంశీకష్ణ సరిత, సునీత, వెన్నెల, భాస్కర్ రెడ్డి, సమ్మ రాజు, ప్రవీణ్, శివ ప్రసాద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల క్షీరాభిషేకం




నవతెలంగాణ-గణపురం
ముఖ్యమంత్రి కేసీఆర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరేషన్ చేసినందుకు మంగళవారం మండల కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జేపీఎస్‌లను క్రమబద్ధీకరించే ప్రకటన జారీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శరత్, పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్ సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత. గౌతమి, పాల్గొన్నారు.

స్వీట్లు పంపిణీ చేసిన పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ -మహాముత్తారం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులైజేషన్ ప్రక్రియను ప్రారంభించిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాలాభిషేకం చేశారు. అనంతరం మండల ఆఫీస్ నందు స్వీట్స్ పంపిణీ చేశారు.

సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు



నవతెలంగాణ-చిట్యాల
ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్ష, కార్యదర్శులు వినోద్ రెడ్డి, దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వారి సర్వీస్ ను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు తమకు సహకరించిన ఎంపిడిఓ రామయ్య, ఎంపీఓ రామకష్ణకు, సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, మహేష్, కష్ణకాంత్,శివ,నాగేంద్ర,సునంద,స్వప్న, అనిత, సరిత, సునీత లు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులను సర్పంచ్ పంపిణీ



నవతెలంగాణ-గణపురం
మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు మంగళవారం కబడ్డీ క్రీడాకారులకు 10,000 విలువగల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. చేల్పూర్ గ్రామానికి చెందిన క్రీడాకారులు క్రీడారంగంలో ఉన్నత స్థాయిలో మంచి విజయాలు సాధిస్తూ ముందుకు సాగాలని ఆయన తెలిపారు.

నర్సరీని ఎంపీడీఓ పరిశీలన



నవతెలంగాణ-మహదేవపూర్
కుదురుపల్లి గ్రామ పంచాయతీ నర్సరీని మంగళవారం మహాదేవపూర్ మండల పరిషత్ అభివద్ధి అధికారి రవీంద్రనాథ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున మొక్కలకు ఉదయం ఏడు గంటల లోపు సాయంత్రం 6 గంటల తర్వాత నీటిని పెట్టాలని సూచించారు. అలాగే మహాదేవపూర్ పంచాయతీలోని ధాన్యం కొనుగోలు కేంద్రాని పరిశీలించారు. లారీలు, గన్నిసంచులకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆరు లారీలకు సరిపడా ధాన్యం ఉన్నట్లు గుర్తించారు. ఆయనవెంట ఉపాధి హామీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగు రాబడి వివరాలు రైతులకు వివరించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు
ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా వచ్చే రాబడి వివరాలను రైతులకు సంపూర్ణంగా వివరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంభందిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 2023-24 కు గాను 4300 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిందని తెలిపారు. గత ఏడాది జిల్లా కు కేటాయించిన 1950 మొక్కల లక్ష్యంలో 45 శాతం మేర మాత్రమే పూర్తి చేసామని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 31 క్లస్టర్ వారీగా నెల వారి లక్ష్యాలు నిర్దేశించుకోని వాటి సాధనకు కృషి చేయాలని తెలిపారు. వచ్చే 3 నెలలో దాదాపు 2000 ఎకరాలలో సాగు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంట కోతల సమయంలో ఆయిల్ పామ్ సాగుపై సంపూర్ణ సమాచారంతో రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని అన్నారు. రైతులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు సిద్దంగా ఉన్నాయని, ఆసక్తి గల రైతులు డీడీ చెల్లించిన వెంటనే డ్రిప్ పనులు, మొక్కల పంపిణీ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం కేఎస్ బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూపొందించిన ఆయిల్ పామ్ సాగు వివరాల నమోదు డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బివి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి, గౌస్ హైదర్, వేణుమాధవ్ హెచ్ఓ, ఏడిలు శ్రీధర్, శ్రీపాల్, ఏఓలు ఏఈఓ.లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



యువతకు జీఎంఆర్ఎం ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ-రేగొండ
మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో మంగళవారం జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా యువతకు డ్రైవింగ్ లైసెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన చేపట్టారు. వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి హాజరై లైసెన్స్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో యువతరే యువకులకు ఉచితంగా కార్ డ్రైవింగ్ నేర్పించడంతోపాటు లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌ను ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో రోగులతో పాటు వచ్చే వారికి ఉచితంగా భోజనాలను వసతులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు జిల్లా కేంద్రంలో ఉచితంగా కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ట్రస్టు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జనరల్ సెక్రెటరీ గండ్ర గౌతంరెడ్డి, ఎంపీపీ లక్ష్మీ రవి జెడ్పిటిసి విజయ, జిల్లా రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మహేందర్, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, స్థానిక ఎంపిటిసి శ్రీధర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ నాయకులు చంద్రారెడ్డి రజినీకాంత్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



నాణ్యమైన విద్యానభ్యసించండి

నవతెలంగాణ-మల్హర్‌రావు
ప్రభుత్వ కళాశాలల్లో చేరండి నాణ్యమైన బోధన పొందాలని మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్ పాల్ దేవరాజ్ ఆదేశాల మేరకు అధ్యాపకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరితే ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా అలానే మంచి విద్యతో పాటు అన్ని వసతులు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఎంసెట్ శిక్షణ ఉంటాయని విద్యార్థులు మానసిక వికాసం అలానే సేవా భావం పెంపొందించేటటువంటి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు ఉంటాయని అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండడం వల్ల విద్యార్థులు అత్యధికంగా మంచి మార్కులు పొందడం జరిగిందని అన్నారు. ఈ ప్రచారంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



అంగన్వాడి కేంద్రాన్ని సీడీపీఓ తనిఖీ

నవతెలంగాణ-చిట్యాల
మండలంలోని కైలాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని భూపాలపల్లి సీడీపీఓ అవంతిక మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ మేరకు రికార్డులను పరిశీలించి పలు సూచనలను అందజేశారు. గర్భిణీలు చిన్నారుల ఎత్తులు కొలతల వివరాలు అడిగి తెలుసుకుని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద, అంగన్వాడి సెంటర్ ఆయా గౌతమి పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాల పట్ల అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట
ప్లాస్టిక్ వల్ల వచ్చే అనర్థాల పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని డీఆర్ డీఓ నాగ పద్మజ అన్నారు. మంగళవారం మండలంలోని లక్నవరం పర్యాటక కేంద్రంలోప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్-6 పురస్కరించుకొని పర్యాటకులతో కలిసి ప్లాస్టిక్ వలన వచ్చే అనర్థాలను ప్రజల్లో అవగాహన మరియు చైతన్యాన్ని తీసుకురావడం కోసం ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్డిఓ నాగపద్మజ మాట్లాడుతూ పలు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్లాస్టిక్ వినియోగం పట్ల జరిగే అనర్థాలను ప్రజలు చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి వెంకట నారాయణ ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపిఓ సాజిదా బేగం ఏపీవో ప్రసూన ఉపాధి హామీ సిబ్బంది ఐకెపి సిబ్బంది ప్రజలు ర్యాలీలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది .



అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి

నవతెలంగాణ - కాటారం
రైతాంగానికి అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని విలాసాగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎల్లవేళలా తాను అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీవాకర్ రెడ్డి, సర్పంచ్ రమాదేవి-నర్సింగరావు, ఉప సర్పంచ్ సంతోష్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ డబ్బేట స్వామి, పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎడ్ల సతీష్, గోపాల్, వేణు రమేష్, నవీన్, తదితరులు ఉన్నారు.



బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

నవతెలంగాణ - కాటారం
కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఎఐసిసి కార్యదర్శి, కర్ణాటక ఇన్‌చార్జి, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేడు కాటారం మండలానికి వస్తున్న సందర్భంగా నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంనూరి ప్రభాకర్ రెడ్డి కోరారు. సన్నాహక సమావేశాన్ని మంగళవారం కాటారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఐదు మండలాల కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేణులు, శ్రీధర్ బాబు అభిమానులు, మలహార్ మండలం నాగులమ్మ క్రాస్ నుండి గారెపల్లి సెంటర్ వరకు జరిగే బైక్ ర్యాలీలో అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, సర్పంచ్లు అజ్మీర రఘురాం నాయక్, అంగజాల అశోక్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుంభం రమేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కుమ్మరి అశోక్, గంగారం మాజీ సర్పంచ్ చీర్ల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు చీమల వెంకటస్వామి, నాయకులు గడ్డం కొమురయ్య, తిరుపతిరెడ్డి, బాబు, తదితరులు పాల్గొన్నారు.



37వ రోజు వీఓఏల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-మహదేవపూర్
జయశంకర్ జిల్లా వీఓఏల నిరవధిక సమ్మె మంగళవారంవరకు 37 వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా జయశంకర్ జిల్లా కలెక్టర్‌ఉ వినతి పత్రం అందచేయడం జరిగింది. తమ న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. రూ.3900 వేతనంతో బతుకీడుస్తున్నామని అన్నారు. కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులు గా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.10 లక్షలు సాధారణ, ఆరోగ్య బీమా కల్పించాలని, అర్హులు అయిన వీఓఏ ల ను సీసీలు గా ప్రమోట్ చేయాలని కోరారు. జిల్లా నాయకులు చంద్రశేఖర్, ప్రమీల, అవినాష్, అనిల్, సజన్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

నవతెలంగాణ-భూపాలపల్లి
అత్యాచార్యత్నం కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు, రూ.20వేల జరిమానా విధిస్తూ స్పెషల్ పోక్సో కోర్ట్ జడ్జ్ పి నారాయణబాబు మంగళవారం తీర్పు వెలువడించారు. వివరాల్లోకెళ్తే భూపాలపల్లి మండలంలోని ఓ గ్రామంలో 11 అక్టోబర్ 2019లో 7 ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన యువకుడు అత్యాచార యత్నం చేశాడు. బాధితురాలి తల్లిదండ్రులు భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై అభినవ్ కేసు నమోదు చేసి, విచారణ జరిపి, కోర్టు నందు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. భూపాలపల్లి జిల్లా స్పెషల్ పోక్సో కోర్ట్ న్యాయమూర్తి పి.నారాయణ బాబు తీర్పు వెలువడించారు.ఈ కేసులో సమర్థవంతమైన వాదనలు వినిపించిన పిపి శివరాజు, కోర్టు నందు విచారణ సరిగ్గా జరగడానికి, సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విషయంలో సాక్షులను సరిగ్గా బ్రీఫ్ చేసి, సాక్ష్యం చెప్పేలా చేసిన భూపాలపల్లి సిఐ రాం నరసింహారెడ్డి, సాక్షులను కోర్టు నందు హాజరుపరిచిన కోర్టు కానిస్టేబుల్ కల్యాణి, హెూంగార్డు శంకర్‌ను జిల్లా ఎస్పి జె సురేందర్‌రెడ్డి అభినందించారు.



నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తాం : సీఐ రామ్ నర్సింహారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి
రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయిస్తే ఎరువుల షాపుల యజమానులపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి సిఐ రామ్ నర్సింహారెడ్డి మండల వ్యవసాయ అధికారి ఎం సతీష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారులు ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతును మోసగించే షాపుల యజమానుల పట్ల కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి ఫర్టిలైజర్ షాపుల ముందు ధరల పట్టిక విత్తనాల లభ్యత వివరాలను బోర్డులను ఏర్పాటు చేసి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. షాపులలో నిలువలు విక్రయించిన రసీదులను రిజిస్టర్లను పరిశీలించారు. డీలర్లు విడి విత్తనాలను కొనుగోలు చేయవద్దని నాణ్యమైన ఎరువులు విత్తనాలను రైతులకు అందించి సహకరించాలని అన్నారు. నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కాగా జిల్లా కేంద్రంలోని ఆరు ఎరువుల షాపులను తనిఖీ చేసినట్లు సిఐ తెలిపారు.మండల వ్యవ సాయ అధికారి సతీష్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

నాసిరకం ఎరువులు అమ్మితే సీజ్ చేస్తాం : సీఐ




నవతెలంగాణ-గణపురం
ఎరువుల షాపుల్లో నాసిరకం ఎరువులు అమ్మితే షాపులను సీజ్ చేస్తామని చిట్యాల సిఐ వేణు చందర్. హెచ్చరించారు. మంగళవారం చెల్పూర్ గ్రామంలోని ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య, ఎస్సై అభినవ్‌తో కలిసి తనిఖీలు చేశారు. వర్షాకాలం దృష్ట్యా రైతులు ఎరువుల కొనేం దుకు ముందస్తుగా కొనుగోలు చేస్తారని, లైసెన్స్ ఉన్న డీలర్స్ దగ్గర నుండి విత్తనాలు కొనుగోలు చేసి రశీదు తప్పకుండా తీసుకోవాలన్నారు. ధరల పట్టిక, విత్తనముల లభ్యత వివరాలను తప్పక షాపుల ముందు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. లేదంటే ఎరువుల షాపుపై, నకిలీ విత్తనములు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎఈవో ప్రణయ్, మౌనిక పాల్గొన్నారు.

విత్తన దుకాణాలను తనిఖీ



నవతెలంగాణ - కాటారం
మండల కేంద్రంలోని విత్తనాల దుకాణంలో వ్యవసాయశాఖ, పోలీస్‌ల ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. విత్తనాల దుకాణాలకు సంబంధించిన లైసెన్స్, సరైన పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. ఎమ్మార్పీ ధరలోపు మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ-1 శ్రీనివాస్, ఎస్ఐ-2 తమాషా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



నవతెలంగాణ-టేకుమట్ల
మండల కేంద్రంలో, మండలంలోని వివిధ గ్రామాలలో గల ఎరువుల దుకాణాలలో నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే చర్యలు తప్పవని ఎస్సై చల్ల రాజు, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండ లంలోని ఎరువుల దుకాణాలలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహిం చారు. షాపుల్లోని స్టాక్ పరిశీలించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన ప్పుడు తప్పనిసరిగా వారికి బిల్లులు ఇవ్వాలని, బిల్లులు లేకుండా అమ్మకాలు జరిపినట్లైతే లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ...



నవతెలంగాణ-మహదేవపూర్
మహాదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం సీఐ కిరణ్‌ఎస్ఐ రాజకుమార్ వ్యవసాయ శాఖ ఏఈఓ ధర్మేంద్రతో కలిసి ఎరువులు దుకాణాలపై దాడులు నిర్వహించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ షాపు యజమానులు నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. వారి వెంట ఆయాషాపు యజమానులు ఉన్నారు.

నాణ్యమైన విత్తనాలు అందించాలి



నవతెలంగాణ-రేగొండ
మండల కేంద్రంలోని ఉన్న పలు ఎరువుల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారి వాసు దేవ రెడ్డి , ఎస్సై నానిగంటి శ్రీకాంత్ రెడ్డి లుకలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు వానకాలం సీజన్ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలను అమ్మినచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ కలిగిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ఎలాంటి లేబుల్స్ లేకుండా విత్తనాలు అమ్మే వ్యక్తుల సమాచారం వ్యవ సాయ శాఖ, పోలీస్‌శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఏఈవోలు గోవర్ధన్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలషాపులను తనిఖీ



నవతెలంగాణ -మహాముత్తారం
మండలంలోని ముత్తారం గ్రామంలో మంగళవారం వ్యవసాయ పోలిస్ శాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారి కే సతీష్, విత్తనాల షాపులను తనిఖీ చేశారు. షాప్‌కు సంబంధించిన లైసెన్స్, స్టాక్ రిజిస్టర్లు బిల్ బుక్స్‌ను నిలువ ఉన్న స్టాకును పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిం చాలని రైతులకు పూర్తి వివరాలతో కూడిన బిల్లులను ఇవ్వాలని కోరారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు.

బోయినపల్లిని కలిసిన కేయూ కాంట్రాక్టు అధ్యాపకులు



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 1335 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మినిస్టర్ క్వార్టర్స్‌లో కలవటం జరిగింది ఆయన స్పందిస్తూ యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ కి సంబంధించి ఇతర రాష్ట్రాల్లో అమలై విధివిధానాలను హార్డ్‌కాపీ రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోధ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సోమేశ్, డాక్టర్ దశరథం,సురేష్, డాక్టర్ యాదగిరి, డాక్టర్ కర్నాకర్, డాక్టర్ నరేందర్, శరత్, సుదర్శన్ రెడ్డి, కష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్‌సెంటర్ పరిశీలించిన తహశీల్దార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆదేశాల మేరకు హసన్‌పర్తి 66 వ డివిజన్ విజయ గార్డెన్ సమీపంలో హెల్త్ సబ్‌సెంటర్ నిర్మాణం కోసం హసన్‌పర్తి తహశీల్దార్ బండి నాగేశ్వరరావు స్థల పరిశీలించారు. ఆయనవెంట బీఆర్ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, హెల్త్ సూపర్ వైజర్ లచ్చులు, ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, పిట్టల కుమార స్వామి, బోడ యుగంధర్, ఇమ్మడి రాజేందర్, ట్రాన్స్ కో లైన్ మెన్ రాజేందర్ తదితరులున్నారు.

పేదింటి ఆడపిల్లకు కళ్యాణలక్ష్మీ వరం : ఆరూరి



నవతెలంగాణ-కాజీపేట

ఆడపిల్లల పెళ్లికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వరంలా మారిందని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. కాజీపేట మండలం 44,45 డివిజన్ల పరిధిలోని కడిపికొండ, కుమ్మరిగూడేం, రాంపేట గ్రామాలకు చెందిన ఆరుగురికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకురూ.6,00,696ల విలువ గల చెక్కులను స్వయంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల పెండ్లిళు తల్లిదండ్రులకు భారం కావొద్దనే సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో తెలంగాణరాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతు న్నారని, దేశంలో కల్యాణలక్ష్మి పథకంకింద రూ.1,00,116లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ వనంరెడ్డి,మాజీ కార్పొరేటర్ శ్రీలేఖ, డివిజన్ అధ్యక్షులు రమేష్, జైపాల్ రెడ్డి,కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ నాయకులు శాంతి, జీడి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాజీపేట



గ్రేటర్ వరంగల్ 64వ డివిజన్ మడికొండలో రూ.50 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు, డ్రైన్ నిర్మాణానికి మంగళవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికారెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

నవతెలంగాణ-నర్సంపేట



సీనియర్ సిటిజన్స్,రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌కు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మంగళవారం పట్టణంలోని ద్వారకపేట రోడ్డు 18వార్డులో కమ్యూనిటీహాల్ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్స్ పాత్ర విశేషమైనదని వారికి వేదికగా నిలిచేందుకు కమ్యూనిటీ హాల్‌కుఎస్‌డీఎఫ్ నుంచి రూ.20లక్షలు మంజూరు చేయించామని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీ, వైఎస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, మాజీసర్పంచ్ నల్లా మనోహర్ రెడ్డి, రిటైర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చల్లా ఆదేశంతో రైతులకు గోనె సంచులు

నవతెలంగాణ-సంగెం

'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ పత్రికలో ప్రచురితమైన "ఎమ్మెల్యే చల్లా మాట ఉత్తిదేనా"అనే కథనానికి స్పందించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే రైతులకు గోనెసంచులు ఇచ్చి కాంటాలు పెట్టాలని ఆదేశించారు. దాంతో వెంటనే మంగళవారం హడావుడిగా ఎల్గూర్ రంగంపేటలో దాదాపు 10వేల గోనె సంచులను రైతులకు పంపిణీ చేశారు. రైతులందరికీ గోనెసంచులు సరఫరా చేసి ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు పంపించారు. దీంతో రైతులందరూ 'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపి, ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మిల్లర్ల దోపిడీని అరికట్టాలి


నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ కొనుగోలు కేంద్రంలో తరుగు తాలు పేరుతో నిర్వాహకులు కటింగ్ చేసి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని పలువురు రైతులు మంగళవారం ఆందోళన చేశారు. నిబంధనల ప్రకారం 41 కిలోలు పెట్టాల్సిఉండగా తాలు ఉందని మరో రెండుకిలోలు అదనంగా అంటే 43 కిలోలు కాంటావేసి పంపించినప్పటికీ మిల్లర్లు ఇంకా తాలుఉందని 45కిలోలు చొప్పున అయితే తీసుకుంటామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రంనిర్వాహకులు, ఆపిసర్ల కు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఆఫీసర్లు చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు చేయి కోల్పోయిన రైతు

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరికోత మిషన్‌లో ప్రమాద వశాత్తు చేయిపడి రైతు గాయాలైన ఘటన మంగళవారం జయగిరి రైల్వే గేటు సమీపంలో చోటు చేసుకుంది. 108 అంబులెన్స్ ఈ ఏంటీ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్కతుర్తి మండలం దండే పల్లికి చెందిన రైతునమీండ్లబాబు మంగళవారం జయగిరి రైల్వేగేటు సమీపంలో వరికోత పనులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు రైతు ఎడమ చేయి వరికోత మిషన్‌లో పడి విరగడంతో స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. దీంతో పైలెట్ అరుణ్‌కుమార్ అంబులెన్స్‌ను ఘటనా స్థలానికి చేరుకొని ఎమర్జెన్సీ మెడికల్ ట్రైనర్ పోరండ్ల నరేష్ ప్రథమ చికిత్స అందజేసి సకాలంలో ఎంజీఎంకు తరలించి మెరుగైన వైద్య సహాయానికి సహకరించినట్లు స్థానిక రైతులు తెలిపారు.

డీసీసీ అధ్యక్షురాలు స్వర్ణకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణను మంగళవారం పైడిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్ణను కలిసిన వారిలో పైడిపల్లి మాజీ సర్పంచ్ జన్ను అభిషేకం, వరంగల్ (వర్ధన్నపేట నియోజకవర్గం) మండల అధ్యక్షుడు జన్ను అరుణాకర్, నాయకులు నేమియా, రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం.. ప్రజలే నా బలగం





గ్రామాల అభివృద్ధే అంతిమ లక్ష్యం
ప్రజల బాగోగులే పరమావధి..
కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం
మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
గన్నారంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాయపర్తి

నలభై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో కార్యకర్తలే నాబలం.. ప్రజలే నా బలగం అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం, కేశవపురం, జింకురాం తండా, ఎర్రకుంటతండాల పరిధిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయగా మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలతో ఫోటోలు దిగి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే అంతిమ లక్ష్యమని ఉద్ఘాటించారు. ప్రతి ఒక గ్రామంలో ఎన్నడు లేనంత అభివద్ధి జరుగుతుందని తెలిపారు. తెలంగాణలో సమ్మిళిత వద్ధి జరుగుతున్నది అని పేర్కొన్నారు. ఓవైపు సంక్షేమ పథకాలు పేదలకు భరోసా ఇస్తుంటే, ఒకప్పుడు కునారిల్లిన వ్యవసాయరంగం సుభిక్షంగా మారిందన్నారు. పారిశ్రామిక రంగం పరుగులు పెడుతుంటే, ఐటీరంగం దేశంలోనే అగ్రభాగానికి చేరింది అని చెప్పారు. మౌలిక వసతుల కల్పనతో పల్లెలు కొత్తరూపు సంతరించుకొని స్వచ్ఛతలో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి అని వివరించారు. పల్లెల సమగ్రాభివృద్ధితోనే గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యం, గ్రామాల ప్రగతి, ప్రజా జీవన ప్రమాణాల్లో పురోగతిని సీఎంకేసీఆర్ ఆశయ సాధనతో సాధించామన్నారు. మండలానికి ఎన్నినిధులు మంజూరు చేయడానికైనా సిద్ధం అని హామీ ఇచ్చారు. ఇప్పటికే చేపట్టిన పనులు త్వరగా పూర్తి ఆవుతున్నవి అని అభివర్ణించారు. మన పథకాలపై దేశంలో విస్తతంగా చర్చ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రజలు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలవాలని కోరారు.

అభివృద్ధికి చిరునామా : ఎమ్మెల్యే ఆరూరి

అభివృద్ధికి చిరునామా తెలంగాణ రాష్ట్రం అని వర్ధన్నపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరిరమేష్ అన్నారు. ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన ఈ విధంగా మాట్లాడారు.. గ్రామాలను అభివద్ధి చేయడంలో మంత్రి ఎర్రబెల్లి అహర్నిశలు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి ఒక్క పథకం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు ఇంత ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. రాయపర్తి మండలంలో జరుగుతున్న ఆత్మీయ సమ్మేళనాలు ఇతర మండలాలకు ఆదర్శంగానిలుస్తున్నాయన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో సంబండా వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, రైతు బంధు మండల సర్పంచులు గజ్జవెల్లి అనంత ప్రసాద్, కుక్కల భాస్కర్, సుధర్ నాయక్, ఎల్లమ్మ యాకయ్య, ఎంపీటీసీ బానోత్ స్వేత, పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నాయిమ్, గబ్బేట బాబు, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, యూత్ మండల అధ్యక్షుడు సాగర్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కుల సంఘాలకు అండగా నిలిచింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

కులసంఘాలకు అండగా ఉన్న ఏకై ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌అన్నారు. హనుమకొండ పార్టీ కార్యాలయంలో నాయిబ్రాహ్మణ సేవా సంఘంముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చీఫ్‌విప్ మాట్లాడుతూ నాయిబ్రాహ్మణులకు నగరం నడిబొడ్డున స్థలం కేటాయించడం హర్షనీయమన్నారు. ఆ స్థలాన్ని ఇంతకు ముందు వేరే వారికి కేటాయించడం జరిగిందని, కుల వృత్తుల వారికి తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ స్థలాలనుకేటాయిస్తుందని అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా హనుమకొండలో నాయిబ్రాహ్మణులకు స్థలంకేటాయించడం జరిగిందన్నారు. అన్నగా ఒక కొడుగ్గా మీలో ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటానని అన్నారు. ఎటువంటి సమస్యలనైనా పరిష్కరించడంలో ముందుంటానని ఈ సందర్భంగా తెలిపారు.అందరితో తట్టుకొని శక్తివంచన లేకుండా పాటుపడతానని అన్నారు. నాయి బ్రాహ్మణులకు కార్పొరేటర్‌ను కేటాయించడం జరిగిందని, అందుకు వివిధ వర్గాల నుండి వ్యతిరేకత వచ్చినా కూడా దాన్ని అధిగమించానన్నారు. కష్టపడ్డ వారికి ఖచ్చితంగా సముచితస్థానం కల్పిస్తానని అన్నారు. భవనం నిర్మాణానికి కావాల్సిన నిధులను సమకూరుస్తానని అన్నారు.భవన నిర్మాణం అయిన తర్వాత కూడా అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలతో పాటు కుటుంబంలో ఉన్న అన్ని వర్గాల వారికి నైపుణ్యాలతో కూడిన అభివృద్ధి పథకాలు ఏర్పాటు చేస్తామని వినయభాస్కర్ పేర్కొన్నారు.

శాసనమండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ మన కులస్తులు పనిచేస్తారు పని తీసుకుంటారన్నారు. హైదరాబాదులో ఉన్న కమ్యూనిటీ భవననిర్మాణ స్థలం కోసం, అదేవిధంగా హనుమకొండలోని స్థలంకోసం సురేష్, రాములు ఎంతగానో కష్ట పడ్డారన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో కుల సంఘాలకు కులవత్తులు చేసే వారికి అత్యంత గౌరవం లభించిందన్నారు. భవన నిర్మాణాల కోసం నిధులను వెచ్చించి, అత్యధికంగా భవనాలను నిర్మాణం చేపట్టాలని చెప్పారు. అందరూ ఐకృతతో పనిచేయాలని అన్నారు.

ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సభాధ్యక్షత వహించగా కార్పొరేటర్ ఎలకంటి రాములు, నెక్కొండ కవితా కిషన్,మైనారిటీ కమిషన్ సభ్యులు దర్శన్‌సింగ్, సంఘ నాయకులు సురేష్,ప్రభాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పట్టాను రద్దు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



దళిత, ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని చింతగట్టు శివారులోని మునిపెల్లి గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 438/ఎలో ఉన్న నిరుపేద దళితులైన గోళ్ల రామస్వామి, మల్లయ్య, పర్వతాలు కుటుంబాలకు చెందిన పట్టాభూమిని అక్రమంగా పట్టా చేసుకొని దౌర్జన్యంగా కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్న సూరం రాజేందర్‌రెడ్డి, సూరం నరేందర్‌రెడ్డిలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు ఇతర చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారిపై పీడీయాక్ట్ నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు చుంచు రాజేందర్, కేడల ప్రసాద్, కలకోటి మహేందర్, అంకేశ్వర రామచంద్రరావు, సింగారపు రవిప్రసాద్, తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. మంగళవారం మునిపెల్లి గ్రామంలోని దళితుల భూములను కబ్జాకు గురిచేయాడానికి ప్రయత్నం చేస్తున్న దళితుల భూములను సామాజిక దళిత, బీసీ, ప్రజాసంఘాల నాయకులు బాధితులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మునిపెల్లి గ్రామానికి చెందిన సూరం లచ్చిరెడ్డి గత 50 సంవత్సరాల క్రితం అతనికి చెందిన సర్వే నెంబర్ 438/ఏ లోని 3-18 ఎకరాల భూమిని దళితుడైన గోళ్ళ రామస్వామి, పర్వాతాలు, అయులయ్య, మల్లయ్య ఇచ్చి ఇతనికి చెందిన చెందిన సర్వే నెంబర్ 438లోని 3ఎకరాల భూమిని బదులు రూపకంగా తీసుకున్నారని, మిగిలిన 18గుంటలకు డబ్బులు తీసుకున్నాడని దీనికి సంబంధించిన పత్రాలు ఉన్నాయన్నారు. నాటి నుండి సదరు సర్వేనెంబర్ లోని మొత్తం 3-18ఎకరాల్లో దళితులైన గొళ్ల రామస్వామి, పర్వాతాలు, మల్లయ్య, అయిలయ్యలు సాగు చేసుకుంటూ మామిడిపండ్ల మొక్కలను కూడా నాటారని ఈ భూమిపై కన్నేసిన అగ్రకుల రెడ్డిలైన సూరం రాజేందర్‌రెడ్డి, సూరం నరేందర్ రెడ్డిలు అక్రమంగా పట్టా చేసుకొని బలవంతంగా కబ్జాచేసే ప్రయత్నాలు చేస్తున్నారని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు పీడియాక్టు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారికి సహకరించిన స్థానిక రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. నిరుపేద దళితులైన గోళ్ళ రామస్వామి అన్నదమ్ముల భూములను జిల్లా ఉన్నతాధికారులైన కలెక్టర్, సిపీలు దృష్టిసారించి భూ కబ్జాదారులు అక్రమంగా పట్టాచేసుకున్న పట్టాదారు పాసు బుక్కులను రద్దుచేసి, భూ బాధితులకు సదరు భూమిని అప్పగించి న్యాయం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపకులు కలకోట మహేందర్, అఖిల భారత మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రామచంద్రరావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగారపు రవిప్రసాద్, బిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్, తెలంగాణ ఉద్యమకారుడు దామెర కొండ కొమురయ్య, డిబిఎఫ్‌జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్‌తో పాటు భూ బాధితులు గొళ్ళ సరోజన, గొళ్ళ మల్లయ్య, గోళ్ళ ఐలమ్మ గొళ్ళ పర్వతాలు, గొళ్ళ కనక లక్ష్మి, గొళ్ళ రాజేందర్, శ్రీనివాస్,సురేష్, రాజన్‌బాబు, దళిత, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైన్‌షాపుల్లో అపరిశుభ్రతపై ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆగ్రహం



రెండు రోజుల్లో పద్ధతి మారకుంటే కఠినచర్యలు
జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్‌నాయక్



నవతెలంగాణ-ఆత్మకూర్

వైన్‌షాపు పరిసరాల్లో అపరిశుభ్రతతో దుర్గంధం వెదజల్లుతుండడం పట్ల పరిసరాలను పరిశీలించిన ఎక్సైజ్ సూపర్డెంట్ లక్ష్మణ్ నాయక్ వైన్స్ యజమానులపై మండిపడ్డారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని భద్రక వైన్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.చుట్టు పరిసరాలను పరిశీలించి గోదాములో సరుకుతో పాటు రికార్డులను పరిశీలించారు. పరిసరాలు చెత్తాచెదారం,ఖాళీ సీసాలతో కుప్పలుగా పోసిన వాటిని పరిశీలించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ వైన్స్ ఆవరణలో విపరీతమైన దుర్గంధం వెదజల్లడంతో బ్రాండ్ షాప్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పక్కనే ఉన్న మూత్రశాలలను పరిశీలించి ఎందుకు శుభ్రం చేయడం లేదని బ్రాండ్ షాప్ యజమానులను ప్రశ్నించారు. వెంటనే దుర్వాసన వస్తున్న మూత్రశాలలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించి,ఖాళీ సీసాలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని.. లేకుంటే కఠిన చర్యలతో పాటు కేసులు తప్పవని ఘాటుగా హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎంతటి వారైనా వ్యతిరేకిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇది బ్రాండ్ షాపా..లేక చెత్త కుప్ప అంటూ బ్రాండ్ షాప్ యజమానులను నిలదీశాడు.మళ్లీ రెండు రోజులకు వస్తా శుభ్రం చేయకుంటే కేసులు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. గోదాములోని సరుకును పరిశీలించి రికార్డులను తనిఖీలు చేశారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే మద్యాన్ని అమ్మకాలు జరపాలని నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడితే కేసులు తప్పవన్నారు. వీరితో పాటు పరకాల ఎక్సైజ్ సీఐ జగన్నాధ రావు,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో జర్నలిస్టులకు సొంత ఇంటి కల సాకారం

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-వరంగల్



త్వరలో జర్నలిస్టులకు సొంత ఇంటి కల సాకారం అవుతుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ దేశాయిపేట్ సమీపంలో జర్నలిస్టుల కాలనీలో మంగళవారం జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణప్రెస్ అకాడమీ చేర్మెన్ అల్లంనారాయణ, తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ జర్న లిస్టులకు నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూంలను పరిశీలించారు.తదనంతరం తూర్పు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో తూర్పు జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇస్తానన్న మాటను నిలబెట్టుకుంటున్న అని అన్నారు.అనంతరం తెలంగాణ ప్రెస్ అకాడమీ చేర్మెన్ అల్లం నారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్వంతగా ఒక జీవో తెచ్చుకొని జర్నలి స్టులకు స్వంత ఇంటి కల సాకారం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే జర్నలిస్టుల మధ్య మంచి వాతావరణం ఉండడం సంతోషకరం అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే బాధ్యత మనపై ఉందన్నారు. జర్నలిస్టుల కోసం నిర్మించి ఇవ్వనున్న ఈ రెండు పడకల గదులను చూసిన తరువాత చాలా సంతృప్తి కలిగిందన్నారు. సహసోపేతమైన జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూంలు పూర్తి చేసిన నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్‌జోషి, జర్నలిస్టు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు చీరల పంపిణీ హర్షణీయం

నవతెలంగాణ-వరంగల్



బల్దియాలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఆఫీస్ సబార్డినేట్‌లకుచీరల పంపిణీ హర్షణీయమని జీడ బ్ల్యుఎంసీ అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బల్దియాలో ఇటీవల పదవీవిరమణ పొందిన మాజీజేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏల్పుల ధర్మరాజు మహిళలకు మంగళవారం చీరలు అందజేశారు. అనంతరం ధర్మరాజు మాట్లాడుతూ సిబ్బందికి చీరల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్ర మంలో టీఎంఆర్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి, అఖిల భారతీయ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు బాబు, టీఎంఈడబ్ల్యూఏ ప్రధాన కార్యదర్శి రాజారపు భాస్కర్, నగర అధ్యక్షులు మున్నంగి రఘు, ప్రధాన కార్యదర్శి మూర్తిరావు, బీఆర్ఎస్ అర్బన్ కార్యవర్గ సభ్యులు సిద్దోజు రమేష్, సుధాకర్, గడిపి నాగరాజు, ఏ.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-శాయంపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ అంశంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మంగళవారం జేపీఎస్‌లు సీఎం కేసీఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా జేపిఎస్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు గంగారపు సుమన్ మాట్లాడుతూ జీపిఎస్ ల క్రమబద్దీర్ణకరణ అంశంపై సమ్మె కు చేపట్టగా సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి రెగ్యులరైజ్ కోసం కమిటీ వేస్తామని ప్రకటించారని అన్నారు. జేపీఎస్ లను రెగ్యులరైజ్ చేయడానికి ముందు వచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పంచాయతీ కార్యదర్శులు రాజు, రత్నాకర్, రాజమల్లయ్య, జెపిఎస్ లు తిరుపతి, శ్రీనివాస్, సునీల్, చామంతి, అజయ్, తిరుపతమ్మ, రాధిక, నాగశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకుపోయిన నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరణ చేస్తున్నందుకు కేసీఆర్ ను జన్మంత గుర్తుంచుకుంటామని వారి రుణంమరువలేమన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓ కూచన ప్రకాష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శ్రావణ్, యాదగిరి, సంతోష్, జ్యోతి, అనిత, అఖిల, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి :



జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ చేయాలని ప్రకటించి హామీ ఇచ్చి శాఖ పరమైన అనుమతులు ఇచ్చిన సందర్భంగా మంగళవారం జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల ఫోరం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చిన కేసీఆర్ ఈడిఆర్ లకు కతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీఓ జి.కిషన్, ఎంపీఓ రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ జీపి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ఒడేపెల్లి రాజు, ఉపాధ్యక్షుడు అజిత్‌రెడ్డి, రాజు, రాకేష్, అనిల్, మహేందర్, సంతోష్, వెంకటేష్, లక్ష్మీ దేవి, రోజా, అస్మా, రాధిక, పూర్ణచందర్, తిరుపతి, అభిలాష, తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-వరంగల్

కిల వరంగల్ మండల పరిధిలోని ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి పక్కా గహాలు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకురాలు నలిగంటి రత్నమాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం శివనగర్ ప్రాంతంలోని సర్వే నంబర్ 321,331 లో ప్రభుత్వ భూముల్లో ఇళ్లు లేని పేదలను సమీకరించి ఎర్రజెండా పాతారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన జీఓ 58 ప్రకారం ప్రభుత్వం తమ హామీని నిలుపు కోవాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) నాయకులు వలపదాసు దుర్గయ్య సుతారి సారంగపాణి , ఆవుల ఉదయ్, వేణు, ఎల్లయ్య రాధక్క తదితరులు పాల్గొన్నారు.



యువత ఐక్యతకు క్రీడలు దోహదపడతాయి : జెడ్పీటీసీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

యువత ఐక్యతకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల బైపాస్ రోడ్డు నేలపోగుల గ్రామ యువత కోరిక మేరకు క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఐక్యతకు క్రీడలు దోహద పడుతాయని, తెలంగాణలో సంక్షేమం ఏ విధంగా అభివృద్ధి చెందిందో గ్రామాలలో చర్చ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, వట్టిపల్లి సంపత్, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, సాయి కుమార్, బాకీ రాజు, యువజన నాయకులు మనోజ్, అనిల్, ఉదయ్, హరీష్, ప్రశాంత్, హరీష్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ఆధ్వర్యంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి లోక్‌సభ సభ్యులు, స్థానిక ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జనగామలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటె శ్రీనివాస్, లింగాల నర్సిరెడ్డి, ఆలేటి సిద్దిరాములు, బొట్ల నర్సింగరావు, పట్వారి శ్రీనివాస్, ఆకుల లక్ష్మయ్య, పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, గాజె అనిల్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ పోటీలను పాలకుర్తి నియోజక వర్గంలో నిర్వహించనున్నట్లు టీపీసీసీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు తెలిపారు. మంగళవారం స్థానిక సిద్ధార్థ హై స్కూల్లో క్విజ్ పోటీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 నుండి 35 సంవత్సరాల వయసు కలిగిన యువతీ, యువకులు జూన్ 1 తేదీలోగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. నియోజకవర్గం మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 40ప్రోత్సాహక బహుమతులు ఉంటాయన్నారు. నియోజకవర్గస్థాయిలో మహిళా టాపర్‌కు ప్రత్యేక బహుమతి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కందాడి అచ్చిరెడ్డి, కోటగిరి సుదర్శన్ గౌడ్, నల్ల మాస సమ్మయ్య, టి.బిక్షం గౌడ్,బి.లక్ష్మణ్, రాయిపల్లి రాజు,జె.వెంకన్న, నల్లపు రాజు పాల్గొన్నారు.

పాత వస్తువు ఏదైనా మాకు ఇవ్వండి...

మున్సిపల్ చైర్మన్, కమిషనర్



నవతెలంగాణ-తొర్రూరు

మీ ఇంట్లో అక్కరకు రాని వస్తువులు ఏమైనా ఉంటే మాకు ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమారు అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి మంగళవారం మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్‌లో భాగంగా ఇంటింటికి మొబైల్ వ్యాన్ ద్వారా అక్కరకు రాని వస్తువులను సేకరిస్తున్నామన్నారు. అలాగే మీ ఇంట్లో అక్కరకు రాని వస్తువులు ఏమైనా ఉన్నట్లయితే ఆర్ఆర్ఆర్ సెంటర్ మున్సిపాలిటీ కార్యాలయం నందు ఇవ్వాలనికోరారు. రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని అక్కరకు రాని వస్తువులను సేకరిస్తున్నామన్నారు. అనంతరం తొర్రూరు పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా హరిపిరాల రోడ్‌లోని ఓపెన్ వెల్ కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు. దుకాణదారులు తమ యొక్క లైసెన్స్ ఫీజులను రెన్యువల్ చేసుకోవాలని లేని యెడల తమ యొక్క షాపును సీజ్ చేస్తామన్నారు. మీ యొక్క షాప్‌లో ముందున్న అడ్వర్టైజ్మెంట్స్ బోర్డ్స్ తీసేయాలని లేనియెడల మున్సిపల్ సిబ్బందిచే తొలగించుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆయుర్వేద ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ మంగళవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి దయాకర్ రావు సహకారంతో 20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. డాక్టర్ గది, వెయిటింగ్ హాల్, డిస్పెన్సరీ టాయిలెట్స్ నిర్మాణం చేపడతారని త్వరలోనే పనులు పూర్తి చేసి మంత్రి దయాకర్ రావు చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆయుర్వేదిక వైద్యురాలు నిరంజని జకోటియా, వైద్యురాలు మిరాజ్, ఏజీపీ ప్రవీణ్ రాజు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం



నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం(సీఏ) ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్ పారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.ప్రేమలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్ పాసైన విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ దోస్త్ ద్వారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మరిపెడను ఎంపిక చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రత్యేకతలు విద్యార్థులకు స్కాలర్షిప్ సౌకర్యం, కెరీయర్ గైడెన్స్, ఈడిసి ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన అధునాతమైన కంప్యూటర్ ల్యాబ్ డిజిటల్ బోధన, స్కిల్ డెవలప్మెంట్ అనుభవజ్ఞులు, నిపుణులైన అద్యాపకులచే విద్యాబోధన ఉంటుందన్నారు. నాణ్యమైన విద్యకై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు చేరాలని ప్రిన్సిపల్ సూచించారు.

ఘనంగా కంఠమహేశ్వర ఎల్లమ్మ పట్నాలు



నవతెలంగాణ-సర్మెట్ట

మండలంలోని మచ్చు పహడ్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర ఎల్లమ్మ పట్నాలు మంగళ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఎల్లమ్మ తల్లి చరిత్రను పంబల వారు భక్తులకు వివరించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తులన తరలివచ్చి తమ కోర్కెలను తీరాలని మొక్కులు మొక్కున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొల్లపల్లి కుమార స్వామి, వెంకట్ రత్నం, ఉత్సవ కమిటీ చైర్మన్ గుండిటి రాజశేఖర్, మురళి, నాగపురి రాజు, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ నాయకులు తేజావత్ బెల్లయ్య నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

నివాస గృహాల కోసం పోరాటం చేస్తున్న గుడిసె వాసులకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చి అండగా ఉంటుందని కాంగ్రెస్ ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీసెల్ ఉపాధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. మహబూబాబాద్ లో రెండు వేల గుడిసెలను ఇటీవల పోలీసు కేంద్రంగా కూల్చేసిన ఘటనపై కాంగ్రెస్ నాయకులు సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను పట్టించుకోవడంలేదని అన్నారు. 9 ఏళ్ల కాలంలో బిజెపి టీఆర్ఎస్ ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకంలో మహబూబాబాద్ జిల్లాకు ఒక ఇల్లు కూడా రాలేదని అన్నారు. మహబూబాబాద్ పట్టణంలో టిఆర్ఎస్ నిర్మించిన గృహాలకు కనీస సౌకర్యాలు లేక పేదలకు పంచలేదని అన్నారు. పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, రోడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముల్లంగి ప్రతాప్ గూగుల్ లోకి వెంకట్ పాల్గొన్నారు

ఈ నెల 26న పశువులు, మేకల, గొర్రెల అంగడి వేలం

నవతెలంగాణ-తొర్రూరు

2023-24 సంవత్సరానికిగాను తొర్రూరు మున్సిపల్ పరిధిలో నిర్వహించే పశువులు, మేకలు, గొర్రెల అంగడివేలం ఈనెల 26న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమారులు మంగళవారం తెలిపారు. ఆసక్తిగల టెండర్ దారులు పశువులకు ఐదు లక్షలు, మేకల, గొర్రెలు ఐదు లక్షలు డిడి ఏదైనా బ్యాంక్ నుండి మున్సిపల్ కమిషనర్ తొర్రూర్ పేరు మీద తీసి 25వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయగలని, పూర్తి వివరాల కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించగలరని వారు తెలిపారు.

కబ్జా కోరులను జైలుకు పంపించడం హర్షనీయం

ఎస్పీ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తొర్రూరు

పైసా పైసా కూడబెట్టి కూసింత జాగా కొన్న పేదలను బెదిరించిఆక్రమించేందుకు యత్నించిన కబ్జా కోరులను జిల్లా ఎస్పీ జైలుకు పంపించడం హర్షనీయమని బాధితులు పేర్కొన్నారు.మండలంలోని పాలకేంద్రం సమీపంలో పేదలు కొనుగోలు చేసిన భూములను కబ్జా చేసేందుకు విఫలయత్నం చేసిన పలువురిని జిల్లా ఎస్పీ జైలుకు పంపడాన్ని హర్షిస్తూ మంగళవారం డివిజన్ కేంద్రంలో బాధితులు ఎస్పీ శరత్ చంద్ర పవార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన ఆసం చిలుకమ్మ 2010 ఫిబ్రవరిలో మండలంలోని పాలకేంద్రం సమీపంలో 156 సర్వే నెంబర్ లో 303 గజాల భూమిని మిరియాల నరేందర్ రెడ్డి దగ్గర కొనుగోలు చేశాడు. చిలుకమ్మ కొనుగోలు చేసిన భూమి సర్వే నెంబర్ మార్చి ధరణి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల సమయంలో స్థానికుడు బసనబోయిన వెంకన్న అక్రమంగా పట్టాచేయించుకున్నాడు.ఇతరులకు దొంగ సర్వే నెంబర్‌తో విక్రయించాడు. అది తెలుసుకున్న చిలుకమ్మ ఇటీవల సదరు భూమిలో చిన్నపాటి గదిని నిర్మించారు. ఆ భూమిపై కన్నేసిన స్థానికుడు బసన బోయిన వెంకన్న ఆ నిర్మాణాన్ని కూల్చి ఆక్రమించుకునే ప్రయత్నం చేశాడు. ఈ అన్యాయంపై బాధితులు జిల్లా ఎస్పీని ఆశ్రయించారు.బాధితుల సమస్య తెలుసుకున్న ఎస్పీ స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్‌తో విచారణ జరిపించి బసన బోయిన వెంకన్న, పనస మధులను నిందితులుగా తేల్చి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఈ పూర్తి ఘటనలో ఎస్పీ బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేసినందుకు స్థలాలు కొనుగోలు చేసిన వారు హర్షం వ్యక్తం చేశారు. కష్టార్జితంతో కొద్దిపాటి స్థలాన్ని కొనుగోలు చేసి ఎలాంటి అండలేని వారికి న్యాయం చేయడంలో పోలీస్ శాఖకృషి మరువలేనిదని, ఎస్పీ శరత్ చంద్ర పవార్ కబ్జాకోరులకు సింహస్వప్నంగా మారారని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు ఆసం చంద్రమౌళి, ఆసం సుదర్శనాచారి, ఆసం బ్రహ్మాచారి, ముత్తోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు





నవతెలంగాణ-బయ్యారం

రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రమాదేవి, మండల వ్యవసాయ శాఖ అధికారి బానోత్ రాంజీ నాయక్ అన్నారు.వ్యవసాయ శాఖ కమిషనర్ తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని విత్తన డీలర్లు అందరికీ అన్ని రకాల నకిలీ విత్తనాల మీద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విత్తన డీలర్లందరూ ధరల పట్టిక బోర్డులు, ఇన్వైస్ బిల్లులు, డిసి బిల్లు, స్టాక్ రిజిస్టర్లు, ఓ ఫామ్‌లు, జిఓటి టెస్ట్ రిపోర్టు షాపుల్లో తమ దగ్గర ఉంచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠినచర్యలు తీసుకుంటామని, పీడీ ఆక్ట్ పెట్టడం జరుగుతుందని తెలిపారు.

నెల్లికుదురు : ఫర్టిలైజర్ పెస్టిసైడ్, నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే ఎవరిని కూడా సహించేది లేదని తొర్రూర్ సిఐ సత్యనారాయణ నిర్వాహకులను హెచ్చరించారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని విత్తనాల ఎరువుల షాపులను నెల్లికుదురు ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్‌తో కలిసి తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్య తీసుకుంటామని, షాపును కూడా సీజ్ చేస్తామని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు అందించి ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఆయా షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మండలంలో తొర్రూర్ సిఐ సత్యనారాయణ, వ్యవసాయ అధికారి కుమార్, ఎఎస్సై గోపీచంద్‌లు మండలంలో ఉన్న ఫెర్టిలైజర్ షాపులను తనిఖీలు చేశారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని సూచించారు. అనంతరం మండలంలోని స్థానిక రైతు వేదికలో ఫెర్టిలైజర్ షాప్ యజమానులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే మాకు తెలియజేయాలని, బిల్లులు లేకుండా నకిలీ కంపెనీ విత్తనాలు విక్రయించినట్లు అయితే చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారి కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన పత్తి విత్తనాలను మాత్రమే మార్కెట్లో అందుబాటులో ఉంచాలని, విత్తనాలకు సంబంధించిన లైసెన్సులను, స్టాక్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు, విత్తన డీలర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : ఎమ్మెల్యే

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటూ ఆదుకుంటామని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్‌లో జనగామ మండలం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల గురించి ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మరోసారి గెలవనున్నట్లు కార్యకర్తలు కేరింతలు పెట్టారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జనగామ నియోజక వర్గంలో పాటు జనగామ మండలంలోని ప్రతి చెరువు కుంటలను గోదావరి నీటితో నింపామన్నారు. ఇప్పటివరకు మండలంలో రూ. 23 కోట్ల కల్యాణ లక్ష్మి చెక్కులను, రూ. 18 కోట్ల రైతుబంధు, రూ.5 కోట్ల 50 లక్షల రైతు బీమా, రూ. కోటి 50 లక్షల పెన్షన్లు అందజేశామన్నారు. ఇవే కాకుండా మత్స్యకారులకు చేపల పంపిణీ గొల్ల కురుమలకు జీవాలు తదితర అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చాక తమ పార్టీ కార్యకర్తలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో తమ పార్టీ నుండి గెలిచే టాప్ టెన్ విజేతల్లో తాను మొదటి వరుసలో ఉన్నట్లు తెలిపారు. బిజెపి సన్యాసులు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పనికిరాని అవాకులు చివాకులు పేలుస్తున్నారన్నారు. ఎక్కడో కర్ణాటకలో గెలుపొందిందని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి కీచుపిట్టలా అరుస్తున్నారని ఎద్దేవా చేశారు.

ఈ సమావేశంలో జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బి.సిద్ధి లింగం, ఎంపీపీ మేకల కలింగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల ఈబెల్, జెడ్పిటిసి నిమ్మతి దీపిక, పెంబర్తి సర్పంచ్ ఆంజనేయులు, పిఎస్‌సిఎస్ జనగామ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జనగామ మండల కోఆర్డినేటర్ ప్రమోద్ రెడ్డి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు సుధాకర్, పరుశరాములు, శ్రీమంత తదితరులు పాల్గొన్నారు.

ముచ్చటగా మూడోసారి గెలిపించండి : ఎమ్మెల్యే రెడ్యా

లక్ష్మీపురంలో డబల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని ఆందోళన



నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి మండలంలోని గున్నేపల్లి, రేపోని, లక్ష్మీపురం, కుమ్మరికుంట్ల గ్రామాలలో మంగళవారం డోర్నకల్ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గున్నెపల్లి గ్రామం నుండి తండా వరకు 48 లక్షలతో రోడ్డు, కల్వర్టు, పడమటి గూడెం నుండి గున్నేపల్లి, కుమ్మరికుంట్ల వరకు 9 కోట్ల రూపాయలతో ఆర్ అండ్‌బి రోడ్డు మంజూరు చేశామన్నారు. కుమ్మరికుంట్ల గ్రామంలో కోటి రూపాయలతో సీసీ రోడ్డు, సుమారు రెండు కోట్ల 50 లక్షలుతో గ్రామంలో పలు రకాల అభివృద్ధి పనులు చేశామన్నారు. సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రి చేయాలన్నారు. రేపోని గ్రామంలో 2200 మీటర్ల సిసి రోడ్డు వేసి ప్రారంభం చేశారు. లక్ష్మీపురం గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వెళ్తున్న ఎమ్మెల్యేని గ్రామ ప్రజలు అడ్డుకొని గ్రామంలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఆందోళన చేశారు. ఎమ్మెల్యే డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, డోర్నకల్ యూవజన నాయకులు డిఎస్ రవిచంద్ర, పిఎసిఎస్ చెర్మెన్ రాము గౌడ్, ఎంపీపీ ఓలాద్రి ఉమా, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మల్లారెడ్డి, తహసిల్దార్ శివాని,ఎంపీడీవో విజయలక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు వేణు, తొర్రూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషోర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్ల రామకృష్ణ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ పై జేపీఎస్‌ల హర్షం







నవతెలంగాణ-పెద్దవంగర

జేపీఎస్‌ల రెగ్యులరైజేషన్ పై సీఎం కేసీఆర్ ప్రకటన చేయడం పట్ల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జేపీఎస్‌ల క్రమబద్ధీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేయడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీఎస్ నాయకులు వీరన్న, రవి, మణికుమార్, నరేశ్, మురళి, అశోక్, హేమలత, రాజు, భరత్, సీనియర్ కార్యదర్శులు తాజుద్దీన్, వెంకన్న, జగదీశ్‌లు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : జేపీఎస్‌లను సీఎం కేసీఆర్ రెగ్యులరేషన్ చేస్తానని ప్రకటించిన సందర్భంగా డివిజన్‌లోని మండలంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, ఎంపీడీవో సింగారపు కుమార్, డివిజనల్ పంచాయితీఅధికారి ఎండి షరీఫ్ ఉద్దీన్, మండల పంచాయతీ అధికారి ఎండి గౌస్ పాల్గొన్నారు.

నెల్లికుదురు : జేపీఎస్‌లను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు జేపీ కార్యదర్శులు గణేష్,శరత్, ఉమేష్, రాజ మణి, విప్లవ లలిత, అశ్విని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధు, సంపత్, చందన, అరుణ, మణిదీప్, జానీ, ప్రియాంక, సరిత, రాకేష్ పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించాలి : వెంకన్న



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ కాలనీవాసులు ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా గోడిశాల వెంకన్న మాట్లాడుతూ అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబాలకు చెందిన వారు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు. వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలన్నారు. అంబేద్కర్ కాలనీ ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లు నిర్మించాలని, కరెంటు స్తంభాలు వేసి కరెంటు సౌకర్యం కల్పించాలని, సైడు కాలువ నిర్మించాలని, తాగునీటి కోసం వాటర్ ట్యాంక్ నిర్మించి మంచినీరు సౌకర్యం కల్పించి, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకురాలు మండల నాగమ్మ, ఐద్వా నాయకురాలు నాగుల వెంకటమ్మ, బేతమాల నాగమ్మ, మేకల మురళి, తులసీ, మొగ్గ కవిత, నాగేల్లి పద్మ, నాగుల వెంకటమ్మ, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుశ్రుత, దేవర్ష్‌లకు న్యాయం జరగాలి

నవతెలంగాణ-పాలకుర్తి

కుల దురహంకారంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న సుశ్రుతతో పాటు నాలుగు నెలల చిన్నారి బాలుడు దేవర్ష్‌లను రమేష్ కిరాతకంగా పెట్రోలు పోసి మంటల్లో కాల్చి చంపాడని, సుశ్రుత దేవర్ష్‌లకు న్యాయం జరగాలని అసమానతలు నిర్మూలన పోరాట సమితి అఖిలభారత కన్వీనర్ బండారి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గూడూరులో సుశ్రుత, దేవర్ష్‌ల సమాధి వద్ద కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురిమిళ్ళ రాజు, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపకులు గుమ్మడి రాజు, సాంబయ్య మాట్లాడుతూ రమేష్ ప్రేమించి పెళ్లి చేసుకున్న ప్పుడు గుర్తుకురాని కులం బాబు పుట్టగానే గుర్తుకు వచ్చిందని విమర్శించారు. సుశ్రుత కుటుంబ సభ్యులతో పాటు బంధువుల సహకారంతో నిందితుడు రమేష్ ఇంటి ముందు సమాధి నిర్మించామని తెలిపారు. సుశ్రుత దేవర్ష్ పేరున గూడూరులో ప్రభుత్వం స్మృతి వనం నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కందిక కోమల, గుండె ప్రమోద్, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గన్నారపు సరోజన, సీపీఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ, జై భీమ్ పూలే అసోసియేషన్ నాయకులు చిన్న ఆరేపల్లి క్రాంతి కిరణ్, బత్తుల విజయ పాల్గొన్నారు.



ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శ కుమ్మరి కుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

వీవోఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న మాట్లాడారు. ఐకెపి వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అభయ హస్తం డబ్బులు చెల్లించాలని తదితర డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె ఆగదన్నారు.37 రోజులుగా తీవ్రమైన ఎండల్లో సమ్మె నిర్వహిస్తున్నారని, అనేకమంది వీరు వివోఏలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె ఆగదని రాష్ట్ర ప్రభుత్వం నిరవధిక సమ్మె పట్ల నిర్లక్ష్యం విడనాడి వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేని యెడల సెర్ప్ ఆఫీస్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీవోఏ ఉద్యోగుల యూనియన్ (సీఐటీయూ) నాయకులు సుధాకర్, కృష్ణవేణి, పురుషోత్తం, లలిత, రోజా, వసంత, శ్రీను, హనుమంతు, మంజుల, శ్రీలత, సతీష్, సీఐటీయూ జిల్లా నాయకులు వాసం దుర్గారావు, తోట శ్రీనివాసరావు, బత్తుల వెంకన్న, హేమ, వెంకన్న, విక్రం, రాజేష్, వినయ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



నెల్లికుదురు : మండలంలోని వివిధ గ్రామాలలో వీవోఏలుగా విధులు నిర్వహిస్తున్న వారిని తక్షణమే సర్ప్ ఉద్యోగులుగా తక్షణమే క్రమబద్ధీకరించాలని వీవోఎల సంఘం మండల నిరవధిక సమ్మె ఇన్చార్జి నిమ్మ కంటి ఇందిరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వివోఏల సమ్మె మంగళవారం నాటికి 37వ రోజు చేరుకున్న సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, ఉమ, సరిత, స్వప్న, శ్వేత, నసిహత్ బేగం, హైమ, శ్రీను ,అశోక్ రాము, బాలాజీ, బీరు యాకయ్య, ఉష, ఉపేందర్, మంజుల, పెరుమాళ్ళ మంజుల, యాకమ్మ, వీవోఏలు పాల్గొన్నారు.

స్కూలు గుర్తింపును రద్దు చేయాలి : ఏఐఎస్ఎఫ్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

వివేకానంద స్కూల్‌లో శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు చేస్తున్న ఆయా విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి శరత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఇఓ శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చొప్పరి శరత్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కేసముద్రం పట్టణంలో ఉన్న శ్రీ వివేకానంద ప్రైవేట్ పాఠశాల ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఉల్లగించి ఇక్కడ గుర్తింపు లేని శ్రీ చైతన్య స్కూల్ పేరుతో బ్రోచర్లు తయారుచేసి, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం చేస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుందని ఆరోపించారు. అదే విధంగా శ్రీ చైతన్య టెక్నో కర్రిక్యులం, ఐఐటీ, మెడికల్ ఫౌండేషన్ స్కూల్ పేర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైతే రిజిస్ట్రేషన్ చేసుకున్నారో ఆ యొక్క స్కూల్ పేర్లతో శ్రీ వివేకానంద స్కూల్ నిర్వహించుకోవాలి కానీ దానికి భిన్నంగా వ్యవరిస్తూ శ్రీ వివేకానంద స్కూల్‌లో శ్రీ చైతన్య పేరుతో అడ్మిషన్లు జరగడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే విద్యాశాఖ అధికారులు శ్రీ వివేకానంద స్కూల్ పై చర్యలు తీసుకోని దాని గుర్తింపు రద్దు చేయాలని, అదే విధంగా శ్రీ చైతన్య యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్.సూర్య సారథి, ఎస్.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్



నవతెలంగాణ-కొడకండ్ల

ప్రభుత్వం అందించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో లబ్దిదారులకు స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య, ఎంపీటీసీ విజయలక్ష్మి, అమరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీడీవో సురేంద్రనాయక్, ఏపీవో కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని శాతాపురం శివారులో విద్యుత్ అగాథంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేవరుప్పుల మండలం దంతల తండాకు చెందిన గుగులోతు కమిలి వ్యవసాయ భూములు పాలకుర్తి మండలం శాతాపురం శివారులో ఉన్నాయని తెలిపారు. మేత కోసం వెళ్లిన దుక్కిటెద్దు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు తగలడంతో విద్యుత్ ఆగాదంతో అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే దశలో విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందడంతో సుమారు 80వేల రూపాయల నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్‌తో పాటు లూజ్‌లైన్లు ప్రమాదకరంగా ఉన్నాయని పలుమార్లు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోలేదని స్థానిక రైతులు ఆరోపించారు.ఎద్దుమృతి చెందడంతో రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు. ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లతో పాటు లూజ్ లైన్ విషయంపై పాలకుర్తి సబ్ డివిజన్ ఏడిఈ శ్రీధర్ రావును వివరణ కోరగా రెండు రోజుల్లో మరమ్మతు చర్యలు చేపడతామని తెలిపారు. బాధిత రైతు కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు.

అదుపుతప్పి పొలాల్లోకి దూకిన సూపర్ లగ్జరీ బస్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు అదుపు తప్పి పంటపొలాలోకి దూకిన సంఘటన మంగళవారం మండలంలోని నెల్లుట్ల సమీపం ఆర్టీసీ కాలనీ శివారులో వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిలోని నెల్లుట్ల బ్రిడ్జి సమీపంలో లారీని తప్పించబోయి ఆర్టీసీ బస్సు లోయలో పడిపోయిన సంఘటన చోటు చేసుకుంది. వరంగల్-1 డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుండి వరంగల్‌కు వస్తున్న సమయంలో ఉదయం పదిగంటలకు ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో 17 మంది ప్రయాణికులు ఉండగా పదిమందికి పైగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఏం.కృష్ణ, కూకట్‌పల్లి, డాక్టర్ లక్ష్మీపతి, ప్రొఫెసర్, ఆదిలాబాద్ ఫార్మా కాలేజ్, ఆడెపు శిరీష, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, హైదరాబాద్, ఆడెపు అరుణ, ఎస్.మహేందర్, డ్రైవర్, టి.కళ్యాణి, డి.హీరోషిని, తిరుపతి బ్యూటీషన్, యశస్విని, విద్యార్థిని హనుమకొండ ఉన్నారు.







హరికిష్ణకు దాస్యం పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తండ్రి డాక్టర్ సుదర్శన్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. మంగళవారం బాధిత కుటుంబాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ సందర్శించి సుదర్శన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. హరికిష్ణకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ

బుధవారం 24 మే 2023

సైబర్ నేరాలపై జాగృతి పోలీసుల ప్రదర్శన



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, వడ్లకొండ గ్రామంలో మంగళవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాలు, డయల్100, గుట్కా, గంజాయి, సీసీ కెమెరాల ఉపయోగాలు, మూఢనమ్మకాలు, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని తదితర సామాజిక అంశాలపై పాటల ద్వారా సైబర్ మోసాలపై నాటిక ప్రదర్శన జాగృతి పోలీస్ కళాబందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్, ఎస్సై దేవేందర్, స్థానిక సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీపీ వనందాసు రంగయ్య, మాజీ ఉపసర్పంచ్ వల్లందాస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సీఎంకప్ పోటీల్లో వేలేరు క్రీడాకారుల ప్రతిభ

రాష్ట్ర స్థాయి పోటీలకు నలుగురు ఎంపిక



నవతెలంగాణ-వేలేరు

హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సిఎం కప్ క్రీడా ప్రోటీలలో వేలేరు కబడ్డీ జట్టు ప్రతిభ కనబరచి విజేతగా నిలిచారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ఆడనున్నారు. వీరిలో సద్దాం హుసేన్, జెట్టి అరవింద్, ఇట్టబోయిన అభిరాం, అఖిల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ , స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, వరంగల్ జెడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి, రాణి, డివైఎస్ఓ అశోక్‌కుమార్,డీసీపీలు,సబ్ ఇన్స్పెక్టర్లు జిల్లా అధికారులు అభినం దించారు. ద్వితీయ స్థానంలో హసన్‌పర్తి జట్టు గెలుపొందారు. ఇక్కడి నుండి ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి పంపించడం జరుగుతుందని ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గ్రంథాలయసంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా అధ్యక్షులు సారంగపాణి తెలిపారు.

డిప్యూటీ మేయర్ డివిజన్‌లో కుక్కల స్వైర విహారం



నవతెలంగాణ-మట్టెవాడ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధికుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి. చిన్నపెద్ద అనే తేడా లేకుండా పిక్క కనిపిస్తే పీకేస్తున్నాయి. కాజీపేట సంఘటనలో కుక్కల దాడిలో వలస కోసం వచ్చిన కుటుంబ లోని పదేళ్ల బాలుడు చనిపోయిన సంఘటన మరవకముందే తూర్పు నియోజకవర్గంలోని డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ డివిజన్‌లోని చింతల్‌లో పదేళ్ల అయోషపై కుక్కల గుంపు మంగళవారం దాడి చేసి విచక్షణ రహితంగా గాయపరిచాయి. వివరాల్లోకి వెళ్తే వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 36వ డివిజన్లో 10 ఏళ్ల అయోషా రెండేళ్ల బాబుతో కలిసి తన ఇంటి గేటు వద్ద నిలబడి ఉండగా ఇంతలో కుక్కల గుంపు ఒక్కసారిగా వచ్చి బాబు మీద పడాలని ప్రయత్నించయి అది గమనించిన అయోష చిన్ని బాబుని తన వైపు లాక్కొని అక్కడే రోడ్డుపై ఉన్న ఆటో కింద బాబును నెట్టి వేసింది.ఇంతలో కుక్కలు పాపపై ఒక్కసారిగా దాడి చేసి తీవ్ర గాయాలయ్యాయి. పాప అరుపులు విన్న కుటుంబ సభ్యులు పరుగున వచ్చి కుక్కలను తరిమివేయడంతో పాపకు ప్రమాదం తప్పినట్టయింది. గాయపడిన పాపను హుటా హుటిన వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కుక్కల స్వైర విహారం చేస్తూ కనిపించిన వారిని కాటువేస్తున్నప్పటికీ కుక్కల నియంత్రణకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై స్థానిక ప్రజల నుండి తీవ్ర నిరసనవ్యక్తం అవుతుంది. ఇకనైనా ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని కోరుకుంటున్నారు.

దళిత బంధు సంరక్షణ సమితి అధ్యక్షుడిగా రమేష్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దళితబంధు సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడిగా గూడెం రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలోవివిధ ప్రాంతాలలో ఉన్న దళితులలో దళితబంధుకు అర్హులను గుర్తించి దళిత బంధు యూనిట్‌లను కేటాయించే విధంగా దళిత బంధు సంరక్షణ సమితిఆధ్వర్యంలో ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రం సమర్పించి అర్హులకు దళిత బంధు యూనిట్లు లభించే విధంగాకృషి చేస్తామని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన సభ్యులందరికీ ఈ సందర్భంగా రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రారంభమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి పూజలు



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలకేంద్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఎంతో వైభవంగా పూజా కార్యక్రమాలు వేద బ్రహ్మశ్రీగంగా ప్రసాద్ శర్మ బృందం ఆధ్వర్యంలో మొదటిరోజు గణపతి పూజ, వాస్తు పూజ, యాగశాల ప్రవేశ ద్వారా పూజ, అఖండ దీప స్థాపన, దేవదామూర్తుల ఆవాసాలు మొదలైన పూజలునిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మండల కేంద్రంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో వైభవంగా పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ మూర్తులను పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించి దేవాలయ ప్రాంగణంలోకి తీసుకువెళ్లడం జరుగుతుందని అన్నారు. నేడు 24వ తారీకు ఉదయం గణపతిపూజ, 10 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన, రుద్రమహా యాగము ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం దేవాలయ ప్రాంగణం చుట్టూ ప్రదేశాలలో చలవ పందిర్లు ఏర్పాటు చేసి, త్రాగునీరు సమకూర్చారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో జరిగే ప్రతిష్టాపన మహోత్సవానికి మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనికమిటీ సభ్యులు కోరారు. ఈ పూజ కార్యక్రమాల్లో మండలంలోని భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని లోక్యతండా గ్రామంలో ఆదిశక్తి అయిన అమ్మవారు, హిందువులు కొలిచే దేవతల్లో ప్రప్రథమంగా పూజలు అందుకుంటున్న దేవి మహిషాసుర మర్ధిని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా భక్తులకు కనులు విందుగా సోమవారం ఉదయం జరిగింది. వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ దుర్గామాత ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద బ్రాహ్మణోత్తముల మంత్రోచ్చరణ నడుమ, గ్రామప్రజల మధ్య కనువిందుగా జరిగింది. సాయంత్రం ఇంటి ఆడపడుచులు అమ్మవారి బోనం ఎత్తి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో త్రిశూల ధరణి, రక్షణ దేవత దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపనను అంగరంగ వైభవంగా విజయవంతంగా ప్రతిష్ఠించేందుకు కషిచేసిన వేపలగడ్డ తండా, లోక్యతండ, మిరపకుంట తండా గ్రామ ఆడపడుచులకు, అన్నదమ్ములకు, బంధుమిత్రులందరికీ గ్రామ సర్పంచ్ మురావత్ అనురాధ లింగం, గ్రామ పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్థిక దాతలు, విగ్రహ దాతలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక చేయూత



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామానికి చెందిన ఇల్లందు రజిత అలాగే కుసుమ సుదర్శన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, పిసిసి సభ్యులు ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరమర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కౌకొండ గ్రామ కమిటీ అధ్యక్షులు మేకల చిరంజీవి, సీనియర్ నాయకులు పేరువాల భాస్కర్ రావు, యువ నాయకులు చుక్క పార్థు, పూరెళ్ల శ్రీకాంత్, అనిల్, మేకల మధు, కంటాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య, కోశాధికారి బొమ్మకంటి విజేందర్, నాగుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల వాన బాధితులను ప్రభుత్వం ఆదుకునేనా ?





నవతెలంగాణ-ఖానాపురం

గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానకు ఎన్నోఇండ్ల పైకప్పు రేకులు పగిలిపోయి, ఇండ్లు కూలిపోయి దీనావస్థలో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొత్తూరులో మార్చినెలలో కురిసిన వడగండ్ల వాన కారణంగా సుమారు 250ఇండ్ల పైకప్పు రేకులు పగిలిపోవడమే కాకుండా ఇళ్లు నేలమట్టమయ్యాయి. వడగండ్లు నేరుగా ఇంటిపై కప్పురేకుల మీద పడడంతో రేకులు పగిలి ఇంట్లో ఉన్న సామాగ్రి కూడా చెదిరిపోయి బాధితులు రోడ్డున పడ్డారు. గృహాన్ని పునర్నిర్మాణం చేయలేని స్థితిలో బాధితులు ఉన్నారని రోధిస్తున్నారు. వడగండ్లవర్షం వలన ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలు ప్రభుత్వ సహాయం కోసం ఆనాటి నుండి ఎదురుచూస్తున్నారు. వడగండ్ల వానకు సుమారు ఒక్క ఇంటికి రూ.15వేల నుండి రూ.30 వేల నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలుపుతున్నారు. కేవలం కొత్తూరు గ్రామంలోనే వడగళ్ల వర్షానికి నష్టపోయిన 250 ఇండ్ల విలువ సుమారు రూ.4 కోట్ల నష్టం ఉంటుందని బాధితులు అంచనా వేశారు. నివాసాలను పునర్నిర్మాణం చేసుకునేందుకు స్తోమత లేక కొన్ని కుటుంబాలు తాడిపత్రిలు చుట్టుకొని కాలం గడుపుతున్నారు. స్తోమత ఉన్న కొందరు బాధితులు నూతనంగా రేకులు తీసుకుని తమ ఇండ్లను తిరిగి నిర్మాణం చేసుకున్నారు. మధ్యతరగతి వారు మాత్రం అప్పుచేసి ఒక ఇంటి పునర్నిర్మాణానికి సుమారు రూ.30 నుండి రూ.50 వేల ఖర్చు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలిపోయిన ప్రతి ఇంటిని అధికారులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు.కూలిపోయిన ఇండ్ల వివరాలు గ్రామపంచాయతీ అధికారులు నమోదు చేసుకున్నారు. కానీ ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం బాధితులకు అందలేదు.

వడగండ్ల వానకు నష్టపోయిన పంట పొలాల రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించింది. ఇటీవల ప్రభుత్వం గృహలక్ష్మి పథకా న్ని ప్రకటించడంతో నిరాశ్రయులైనబాధితులకు నూతన ఆశలు చిగురించాయి. గ్రామాల్లో వడగండ్ల వానకు కూలిపోయిన నివాసాలను ప్రభుత్వం గుర్తించి గృహలక్ష్మి పథకంలో మొదటి ప్రాధాన్యత అందించి నూతన గృహాన్ని నిర్మించి ఆదుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బాధితులను ప్రభుత్వం గుర్తించి గృహలక్ష్మి పథకం ద్వారా గృహాన్ని మంజూరు చేస్తాయా? లేదా అని వేచి చూడాలి.

బాధితులకు అండగా ఎమ్మెల్యే పెద్ది...

గత మార్చి నెలలో కురిసిన అకాల వడగళ్ల వర్ష బీభత్సానికి కొత్తూరులో కూలిపోయిన ఇండ్లను క్షేత్ర స్థాయిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనములో బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సర్పంచ్ బూషరమ అశోక్‌ని ఆదేశించారు.

నిరాశ్రయులైన కుటుంబాలకు ఎమ్మె ల్యే అండగా నిలిచి సొంతఖర్చులతో భోజన సదుపా యాలు ఏర్పాటు చేసి కష్టకాలంలో బాధితులకు అండగా నిలిచారు. వడగళ్ల వర్షానికి కూలిపోయిన ఇండ్లను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ఇల్లు మంజూరుచేయాలి :

కసుబాధ వెంకటేశ్వర్లు, కొత్తూరు



'మేము ఎవరికీ పాపం చేశాము వర్షం మాపై పగబట్టి మమ్మల్ని నిరాశ్రయులను చేసి మా కుటుంబాన్ని రోడ్డున పడేసింది. పునర్నిర్మించుకునే స్తోమత లేక పలిగిన రేకులు తీసేసి గోడలపై తాటిపత్రిలు కప్పుకొని గడియ గడియకు భయపడుతూ నివాసం కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం కనికరించి మాకు గృహలక్ష్మి పథకంలో ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నాము"

గృహలక్ష్మీ వర్తింప చేయాలి :

కాసు యాదలక్ష్మి, కొత్తూరు



'వడగండ్ల వర్షానికి మా ఇంటి పైకప్పు రేకులు పగిలి ఇంట్లో రాళ్లు పడ్డాయి. రాళ్ల తాకిడికి ఇంట్లోని సామాగ్రి మొత్తం చెల్లాచెదురయింది. ఇంటి పునర్నిర్మాణానికి స్తోమత లేక తాడిపత్రి వేసుకొని జీవనం కొనసాగిస్తున్నాం. ప్రభుత్వం ప్రకటించిన గహలక్ష్మి పథకాన్ని మాకు వర్తింప చేయాలని వేడుకుంటున్నాము'

కేఎంసీకి పార్థివ దేహం అప్పగింత



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ గిర్మాజీపేట వాసి నూతి చత్రపతి శివాజీ(72) గుండెపోటుతో ఎంజీఎంలో చికిత్స పొందుతూ మరణించాగా కుటుంబ సభ్యులు భార్య కౌసల్య కూతుర్లు అరుణా, ఆమనిలు మృతుడు శివాజీ కోరిక మేరకు వైద్య కళాశాలకు దేహదానం చేస్తామని నేత్రదానం చేస్తామని అంగీకరించగా, 'తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నేత్రదానం చేపించారు. నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపునిచ్చిన వారైనారనీ అదే క్రమంలో పార్థివ దేహాన్ని కెఎంసి వరంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, అనాటమీ విభాగానికి అప్పగించినారు అనాటమి సిబ్బంది ప్రేమకుమార్, యాదగిరి ,ప్రసాద్ పార్థివదేహాన్ని ఆనాటిమికి తరలించారు ఈ సందర్భంగా అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు మాట్లాడుతూ మల్లారెడ్డి మాట్లాడుతూ మతుడు చత్రపతి శివాజీబతికి ఉండగా అనేక ప్రజా పోరాటాలు చేసి పేద ప్రజలకు దళిత గిరిజన ప్రజలకు న్యాయమైన పనులుచేసిపెట్టాడు, తను ఎంతో ఆర్థికంగా వెనుకబడినప్పటికీ నిత్యం ప్రజా పోరాటంలో నిమగ్నుడై తన జీవితాన్ని గడిపాడు, ఆర్ఈసీ వరంగల్‌లో ఇంజనీరింగ్ చేసి 25ఏళ్లు ప్రజా పోరాటంలో పనిచేసి జన స్రవంతిలో కలిశారు అప్పటినుండి ఇప్పటివరకు పేదప్రజల వెంట ఉండి, అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించాడు, మరణించి తన దేహాన్ని వైద్య విద్య నిమిత్తం కేఎంసీ మెడికల్ కాలేజీకి అందించడం జరిగింది. తన దేహంతో భావివైద్యులు వైద్య విద్య నేర్చుకుంటారని ఆశించి కాలేజీకి అప్పగించ వలసిందిగా కోరినారు అదే రీతిలో అప్పగించినది.ఈ కార్యక్రమంలో అనేకమంది అభిమానులు బంధుమిత్రులు శరత్ బాబు రిటైర్డ్ తహసిల్దార్, అడ్వకేట్ సురేందర్ ,గంట సత్యనారాయణ ,ప్రసాద్ వల్లాల ,మెరుగు సాంబయ్య నర్సింగ్ ,దయాకర్ ,శివకుమార్, భైరి రామేశ్వర్, యాదగిరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారు అసోసియేషన్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, అనంతల కేశారి పాల్గొన్నారు.

అజంజాహి మిల్లు భూముల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలి



నవతెలంగాణ-హనుమకొండ

కుడా అధికారులు, జిల్లా కలెక్టర్ సుప్రీంకోర్టుకు తప్పుడు నివేదిక సమర్పించి అజంజాహి మిల్లు కార్మికులను మోసం చేయాలని అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ట్రేడ్ యూనియన్లు ప్రకటించాయి. మంగళవారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు నాగపురి వెంకటేశ్వర్లు, గంగుల దయాకర్, మంచరాజులు వరంగల్ ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును అమలు చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్మికులు పోరాడి సాధించుకున్న స్థలంలో కలెక్టర్ భవనం నిర్మించా లని కూడా అధికారులు పట్టుపట్టడం 318 మంది కార్మికుల పొట్ట కొట్టడానికే అని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. మడిపల్లిలో కేటాయించబోయే ఇళ్ల స్థలాలను కార్మికులకు చూపించకుండా చూపిస్తే ఎక్కడ నిరాకరిస్తారోనని మిల్లు యూనియన్ నాయకులు కొందరు కార్మికులను మభ్యపెట్టి ఏమితోచని నిస్సహాయ స్థితిలో వారిని నెట్టివేసా రని ఆవేదన వ్యక్తం చేశారు. మడిపల్లి గ్రామ స్థలాలను పరిశీలించి వచ్చిన కార్మికులు ఎక్కడో దూర ప్రాంతంలో గుట్టల్లో రాళ్ళల్లో ఇంటి స్థలం ఇస్తే అక్కడికి వెళ్ళమని వారికి అజంజాహి మిల్లు భూముల్లోనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిరసన వ్యక్తం చేస్తే పోలీసు బలగాలచే బందోబస్తు నిర్వహించి కార్మికులు నెట్టివేసి వారిహక్కులను ఉల్లంఘించారన్నారు. 2021అక్టోబర్ 26న సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయకుండా కోర్టుధిక్కరణ కేసును ఎదుర్కొన్న ప్రస్తుత జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్మన్ ఏలాంటి వసతులు లేని ఆవసయోగ్యం గాని జనావసాలకు దూరంగా ఇళ్ల స్థలలను కేటాయించి నేడు మళ్లీ కోర్టు ధిక్కరణ కు పాల్పడ్డారని అన్నారు. అంతేకాకుండా మూడు నెలల గడువులో మడిపెల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రులు ,స్కూల్స్ ,కళాశాలలు మొదలైన ప్రభుత్వ రంగ సంస్థలు కార్మికులకు అందుబాటులోకి తేవాలని 2023 ఫిబ్రవరి 24న సుప్రీంకోర్టు ఆదేశాలలో పేర్కొందని ఆదేశాల గడువు ఈనెల 24న ముగుస్తుందని అందుకోసం కార్మికులకు సమయం ఇవ్వకుండా రాత్రిమెసేజ్ ద్వారా సమాచారం అందించి ఉదయం 9 గంటలకు అంబేద్కర్‌భవన వద్దకు రప్పించుకొని శరవేగంతో వివరాలు సేకరించి మడిపల్లిలో ప్లాట్లను కేటాయించినట్లుగా నివేదికను తయారుచేసి సుప్రీంకోర్టును కూడా తప్పుదోవ పట్టించి కార్మికులను మోసంచేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇది దుర్మార్గమైనచర్య అని ఈ వైఖరి వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి కార్మికులు ప్రజాస్వామిక వాదుల అభిప్రాయంతో మడిపెల్లిలోని ప్లాట్ల కేటాయింపు వెంటనే రద్దు చేయాలని కార్మికులకు అజంజాహిమిల్లు భూముల్లోనే స్థలాలు కేటాయించి అజంజహి కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

రైస్‌మిల్లర్ల నిలువు దోపిడీ

క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీస్తున్న మిల్లర్లు

చోద్యం చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

నేతల మాటలు నీటిమూటలేనా ?



నవతెలంగాణ-చెన్నారావుపేట

ఆరుకాలంగా కష్టించి పనిచేస్తున్న రైతులకు కనీసం యాసంగి పంట చేతికి వచ్చి నెలరోజులు గడుస్తున్నా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగానే అధికారులు నేటికీ సహకరించక పోవడంతో ధాన్యం కాంటాలుకాక వడగండ్ల వర్షాల భయంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలోని కొన్ని ఐకేపీ సెంటర్లు, మరికొన్ని పీఏసీఎస్ సెంటర్ల లో రకరకాల సాకులతో ధాన్యాన్ని జాప్యం చేస్తూ ధాన్యాన్ని తరలించగా జల్లి గ్రామం వద్దనున్న రాధాకష్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లర్లు కొద్ది గొప్ప కొన్న ఆమిల్లర్ ఒక క్వింటాకు 10 నుంచి 12 కిలోల తరుగు రూపంలో కోతపెడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదేమి టని ప్రశ్నించిన ప్రజలు తరుగు ఉంటేనే కొంటాం లేకపోతే దిగుమతి చేసుకోమని ఆ రైస్ మిల్లు ఓనరు కరాఖండిగా చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో రైతులు రవాణా చార్జీలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా జిల్లా అధికారులు కళ్లప్పగించిచూస్తున్నారు తప్పా దీనిని అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు ఉన్నాయి, ఈ పంట అమ్ముడు పోతుందో లేదో అని రైతులు ఆవేదన చెందుతున్నారు. నేటికీ గన్నీ సంచులు లేవని వెంటనే గన్నీ సంచులు సరిపడా సరఫరా చేయాలని, దిగుమతి కావడం లేదనే నేపంతో పంట కొనుగోలు వేగం తగ్గుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు వెంటనే ప్రభుత్వం ఈ సమస్యకు పరిష్కారం చూపి హమాలి చార్జీలు రైతుల నుండి రూ.50లు వసూలు చేస్తున్నారని ఈ చార్జీ లోను రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి కాకుండా ప్రభుత్వం ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు పంటను ఆరబెట్టడానికి కనీసం టార్పాలిన్‌లు కూడా సరఫరా చేయలేని దుస్థితిలో ఉండడం సిగ్గుచేటని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వడ్ల కొనుగోలు వేగవంతం చేసి ఆ రైస్ మిల్లర్ దోపిడిని అరికట్టాలని రైతులు డిమాండ్ చేశారు.

మిల్లర్లు రైతులకు సహకరించాలి



రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైస్‌మిల్లర్లు రైతులకు సహకరించాలని మండల పరిధిలోని రైస్ మిల్లు యజమాని కలిసి రైతుల వద్ద కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రానికి కేటాయించిన రాధాకృష్ణ రైస్ మిల్లు యాజమాన్యంతో చర్చించారు. ఈ సందర్భంగా నెక్కొండ సీఐ హథిరాం, చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్‌లు మాట్లాడుతూ వరి పంటను సకాలంలో కొనుగోలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలని రాధాకష్ణ రైస్ మిల్ యజమాన్యానికి సూచించారు.

వానలొత్తే వడ్లుపంగాను : మూడు పిగిలి, మహిళా రైతు



కళ్ళంలో వడ్లు పోసి 15 రోజులు అవుతుంది కాంటాలు పెడతలేరు. పెట్టిన క్వింటాకు 10 నుండి 12 కిలోలు తరుగు తీస్తున్నారు. వాహనాల సమస్య బాగానే ఉంది వర్షాలు పడతాయని భయంగా ఉంది ఇక మాకు దేవుడే దిక్కు.

తరుగు తీతపై అన్నదాతల ఆగ్రహం

రాష్ట్ర రహదారిపై ధర్నా, రాస్తారోకో

రైతుల నిరసనతో నిలిచి పోయిన వాహనాలు

మిల్లర్ల దోపిడీని అరికట్టి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాలి



నవతెలంగాణ-ఖానాపురం

ఆరుకాలం కష్టించిన రైతుల పండించిన దాన్యం మిల్లర్లు గద్దల్లా దోచుకుంటున్నారని ఆగ్రహించిన అన్నదాతలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మండలంలోని బుధరావుపేటలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమలేకుండా చూసుకొని బస్తాలు నింపి ఉన్నా కానీ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా జాప్యంచేస్తుందని బుధరావుపేట జాతీయ రహదారి 365 రోడ్డు మీద రైతులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మిల్లర్లు ప్రభుత్వ ఆదేశాలను తుంగలోతొక్కి ఒక 40కిలోల బస్తాకు 3నుండి 5 కిలోలు తరుగు తీస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత మూడు రోజుల నుండి వాహనాలు ధాన్యాన్ని దిగుమతి చేసుకోలేదన్నారు. ధాన్యం నింపి కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉంచామని వర్షం వస్తే రైతుల పరిస్థితి ఏమిటని రైతులు ఆందోళన చెందుతూ రోడ్డు ఎక్కారు. రైతుల ఆందోళనతో రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రైతుల ధర్నా విషయమై సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పిట్టల తిరుపతి రైతుల ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తామని, నిర్ణీత సమయంలో ధాన్యాన్ని తరలించే విధంగా సహకరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు



నవతెలంగాణ-శాయంపేట

మద్యం సేవించి వాహనాలు నడిపినప్పుడే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తుందని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. పరకాల హనుమకొండ ప్రధాన రహదారిలోని మాందారిపేట స్టేజి సమీపంలో మంగళవారం ఎస్సై వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు విధిగా వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. మద్యంసేవించి వాహనం నడిపితే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగాహెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లద్దని ప్రైవేటు వాహన డ్రైవర్లకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

పాతబావిలో పడి బాలుడి మృతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సరదాగా గేదెలు మేపడానికి వెళ్లిన బాలుడు ప్రమాదవశాత్తు బావిలో పడిమృతి చెందిన సంఘటన బోజేర్వు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు మండలం అప్రాశపల్లి గ్రామానికి చెందిన కాసాని మల్లయ్య-రజిత దంపతుల కుమారుడు రాజేశ్ (11) బోజేర్వులో అమ్మమ్మ సుభద్ర ఇంటి వద్ద ఉంటూ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నాలుగో తరగతి పూర్తిచేశాడు. వేసవికాలం సెలవులు కావడంతో అమ్మమ్మకు చెందిన గేదెను మేతకోసం స్నేహితులతో కలిసి మంగళవారం ఉదయం గ్రామశివారు ప్రాంతానికి వెళ్ళాడు. గేదెలు మేపుతుండగా అక్కడే ఉన్న ఓ కూలిపోయిన బావిబొందలో ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోయాడు. అక్కడ ఉన్న వాళ్ళు గమనించి కేకలు వేయగా చుట్టుపక్కల వాళ్ళు కాపాడదామని ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పాపాయ్యపేటకుచెందిన గజఈతగాళ్లను రప్పించి బాలుడి మతదేహాన్ని బయటకు తీయించారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు, అమ్మమ్మ, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. కాగా బాలుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని యువకుడు మృతి



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ - చింతలపల్లి రైల్వేస్టేషన్‌ల మధ్య గుర్తు తెలియని యువకుడు ప్రమాదవశాత్తు రైలు నుండి పడిపోయి గాని లేక గుర్తు తెలియని రైలు ఢీకొనడం ద్వారా మరణించినట్లుగా రైల్వే పోలీసులు తెలియజేశారు. కిలోమీటర్ నెంబర్ 385/16-18 డౌన్‌లైన్ వరంగల్-చింతలపల్లి రైల్వేస్టేషన్ల మధ్య వంచనగిరి రైల్వేగేటుకు సమీపంలో డౌన్ లైన్‌లో రైలు పట్టాల ప్రక్కన గుర్తు తెలియని రైలుబండి నుండి పడడం వల్ల గాని లేదా ఢీకొనడం వల్ల గాని బలమైన గాయాలయి మృతిచెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. చనిపోయిన వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లభించలేదు. మృతదేహంపై నీలిరంగు ఫుల్‌షర్ట్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, మెరూన్ కలర్ కట్ డ్రాయర్ ధరించి ఉన్నాడు. మెడలో స్టీల్ చైన్ ఉన్నదని ఎవరైనా గుర్తించినట్లయితే రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. మతదేహాన్ని వరంగల్ ఎంజీఎం మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తి గురించి ఎవరికైనా ఆచూకీ తెలిసినచో రైల్వే హెడ్ కానిస్టేబుల్ రాజుకు 9441557232,9440627532 లకు సమాచారం అందించాలని కోరారు.

నియోజకవర్గ అభివృద్ధే ఎమ్మెల్యే లక్ష్యం

నవతెలంగాణ-చెన్నారావుపేట

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రజాసంక్షేమమే ఆలోచనగా గ్రామాల అభివద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బాటలు వేస్తున్నారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కష్టారెడ్డి అన్నారు. మండలంలోని ఖాదర్‌పేట, గొల్లపల్లి గ్రామాల మీదుగా కోరంకుంటతండా వరకు బీటీ రోడ్డు అంచనా విలువ రూ.1.80 కోట్లకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయగా పనులను మంగళవారం మాజీ ఎంపీపీ జక్కా అశోక్‌యాదవ్, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండీ.రఫీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కష్టారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివద్ధికి బాటలు వేస్తూ నేనున్నానంటూ నియోజకవర్గ అభివద్ధి అంటే ఏందో చేసి చూపిస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, ఖాదర్ పేట సర్పంచ్ అనుముల కుమారస్వామి, బానోతు రమేష్, ధరావత్ కిషన్, ఎంపీటీసీ లు ధారావత్ శ్రీను, కడారి సునీత, సాయిలు, ఉపసర్పంచ్ కొంకటి రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్, విజేందర్, బీఆర్ఎస్ నాయకులు పెంతల బుచ్చిర పెండ్లి రాజశేఖర్, నిలిగొండ రవీందర్,అరిగెల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ పరామర్శ



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామానికి చెందిన చాతాల పోషాలు ఇటీవల మతిచెందాడు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోరిక గోవింద్‌నాయక్ మంగళవారం మృతుడి కుటుంబసభ్యులను కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బైకానీ ఓదెలు, కలాలి అనిల్, బల్గురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

ములుగు, భూపాలపల్లి

బుధవారం 24 మే 2023

వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై భవానిసేన ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా సరైన ధ్రువీకరణ లేని వాహన దారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రం ఉంచుకోవాలని, నడిపే వ్యక్తులు డ్రైవింగ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉంచుకోవాలని అన్నారు. లేనిపక్షంలో జరిమానా విధించడం తోపాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్మికులకు ద్రోహం చేసిన జాతీయ కార్మిక సంఘాలు

టీఎస్‌యూఎస్ నాయకులు గట్టయ్య



నవతెలంగాణ- కోల్‌బెల్ట్

11వ వేజ్ బోర్డ్ సమావేశాల్లో అలవెన్స్‌లపై చర్చల్లో భాగంగా జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు తీరని అన్యాయాన్ని చేశాయని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య ఆరోపించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజ్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 వ వేతన ఒప్పంద చర్చల్లో సింగరేణి కార్మిక వర్గానికి 50 శాతం తగ్గకుండా వేజ్ బోర్డు అలవెన్సుల మీద వేతనాల పెరుగుదల ఉంటుందని ప్రగల్భాలు పలికిన జాతీయ కార్మిక సంఘాలు కనీసం 30 శాతం కూడా వేతన పెరుగుదల ఉండకపోవడం బాధాకరం అన్నారు. కేవలం 19 శాతానికి ఒప్పందం కుదుర్చుకొని వచ్చి కార్మికుల ముందు కొన్ని జాతీయ సంఘాల నాయకులు ఫోజులు కొడుతూ గనులపై స్వీట్స్ పంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సింగరేణి అధికారులకు 100 శాతం వేతన పెరుగుదల ఉంటే కార్మికులకు మాత్రం 19 శాతం మాత్రమే వేతన పెరుగుదల ఉందని, కార్మిక సంఘాల మధ్య ఐక్యతగా లేకపోవడం మూలంగానే వేతనాల పెరుగుదల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. చర్చల్లో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఊసే లేకపోవడం జాతీయ సంఘాల నీతిమాలినతనానికి నిదర్శనమన్నారు. ఇదే జాతీయ సంఘాలు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల నిరవధిక సమ్మె సమయంలో జీఓ నెం 22 అమలుకు సింగరేణి చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ తో ప్రభుత్వానికి లేఖ రాయించి అమలు చేయిస్తామని, ఉత్తర ప్రగల్భాలు పలికారని, తెలంగాణ ప్రభుత్వంతో ఎర్రజెండా పార్టీలు కుమ్మక్కై ఓట్ల కోసం, సీట్ల కోసం అధికార పార్టీతో అంటగాగుతూ కర్తవ్యాలు మర్చిపోతున్నారని గుర్తు చేశారు. సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకతలో భాగస్వాములైన 30 వేల మంది సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు 11వ వేతన ఒప్పంద చర్చలలో లేవనెత్తకపోవడం వీరి సిగ్గుమాలిన తనాన్ని తెలియజేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు తమకు ద్రోహాన్ని తలపెట్టిన జాతీయ కార్మిక సంఘాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులకు జాతీయ సంఘాలు చేసిన ద్రోహానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు దాసరి జనార్దన్, నామాల శ్రీనివాస్, రాళ్ల బండి బాబు, కాసర్ల ప్రసాద్ రెడ్డి, జయశంకర్, ఇ.శ్రీధర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు

సీఐటీయు నాయకులు కంపేటి రాజయ్య



నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) 16వ రాష్ట్ర మహాసభలు మే 21, 22 తేదీల్లో గోదావరిఖని ఆర్ జీ-1లో జరిగాయి. ఆ మహాసభలలో ఆఫీస్ బేరర్స్ 18 మందిని, రాష్ట్ర కమిటీ సభ్యులు 28 మందిని ఎన్నుకున్నారు. వారిలో కామ్రేడ్ పి.రాజారావు - గౌరవాధ్యక్షులు కామ్రేడ్ టి.రాజారెడ్డి - రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మంద నరసింహారావు- రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా, భూపాలపల్లి ఏరియా నుండి కంపేటి రాజయ్య - రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, కామ్రేడ్ పోతుగంటి శ్వేత రాష్ట్ర ఆఫీస్ బేరర్‌గా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా కామ్రేడ్ తోకరి శ్రీనివాస్, కామ్రేడ్ కె.ఏసుబాబు, కామ్రేడ్ కెంచు రాము, కామ్రేడ్ ఈ.ఉమలకు కమిటీలో చోటు దక్కింది. ఈ మహాసభల సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. బొగ్గు పరిశ్రమ రక్షణ అందులో సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకోవాలి. సింగరేణిలో బొగ్గు తీసే పనులు సింగరేణి కార్మికులతోనే చేయించాలి. 3. సింగరేణికి రావలసిన రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు వెంటనే చెల్లించాలి. కార్మికుల సొంత ఇంటి పథకం నెరవేర్చాలి. జేబీసీసీఐలో అగ్రిమెంట్ అయి అమలు కాని అంశాలు:- పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్, ప్రమోషన్లకి ఇంక్రిమెంట్లు, స్టేటస్ స్కీములు తదితర అమలు. సింగరేణిలో అగ్రిమెంటే అమలు గాని అంశాలు: పేర్ల మార్పిడి, డిపెండెంట్ల వయస్సు 40 సంవత్సరాలకు పెంపు, అండర్ గ్రౌండ్ లో పనిచేసి సర్ఫేస్ కు వచ్చిన మైనింగ్, టెక్నికల్, ఈపి గ్రేడ్స్, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, హాస్పిటల్ సౌకర్యం మెరుగుపరచాలని, వైద్య పరికరాలు మెరుగుపరచాలని, నైపుణ్యం గల డాక్టర్లను నియమించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల అమలు, రాష్ట్ర ప్రభుత్వ జీవో నెంబర్ 22 అమలు, కాంట్రాక్ట్ కార్మికులకు వైద్య సౌకర్యం, అగ్రిమెంట్ అయిన దానిని అమలుతోపాటు బోనస్ పెరుగుదల సౌకర్యాల మెరుగు పరచాలని తీర్మాణాలు చేశారు.

నిర్వాసితులందరికి న్యాయం జరిగేలా చూస్తాం

ఆర్డీవో శ్రీనివాస్



నవతెలంగాణ- మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్ల లోని ఓసిపి బ్లాక్-1 లో ఇండ్లు కోల్పోయిన కాపురం 11మందికి తాడిచర్ల ఎస్సీ కాలనీ 8మందికి మొత్తం 19మందికి మూడో విడత మంజూరైన ఆర్అండ్ఆర్ పునరావాస స్థలాలను భూపాలపల్లి ఆర్డీవో శ్రీనివాస్ మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు తో కలిసి మంగళవారం మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేశారు. కాగా పలువురు కాపురం గ్రామ నిర్వాసితులు ఆర్ అండ్ఆర్ పునరావాస స్థలాలు తీసుకోవడానికి నిరాకరించారు. గతంలో తమ కుటుంబ సభ్యులకు ఇచ్చిన స్థలాల పక్కనే తమకు ఆర్అండ్ఆర్ ప్లాట్స్ కేటాయించాలని, లాటరీ పద్ధతిలో తమకు వద్దని పునరావాస స్థలాలు తీసుకోవడానికి నిరాకరించారు. దీంతో ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యమ్నాయంగా ఇతర ప్రాంతంలో ప్లాట్లు కేటాయించేందుకు చర్యలు తీసుకుని ప్లాట్లను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం ఎస్సీకాలనీకి సంబంధించిన 8మందికి పునరావాస భూ హక్కు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ నగునూరి శ్రీనివాస్. ఆర్ఐ సరిత, జెన్కో ఏఈ వెంకటేశ్వర్లు, మల్లేష్, నిర్వాసితులు పాల్గొన్నారు.

ఇకపై కేసులను మరింతగా చేధిస్తాం...

జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



నవతెలంగాణ-ములుగు

ఇకపై కేసులను మరింతగా చేధిస్తామని, జిల్లా క్లూస్ టీం కేసుల పురోగతిలో కీలకం కానున్నదని జిల్లా ఎస్పీ గౌస్‌ఆలం అన్నారు. జిల్లా ఎస్పి గౌస్‌ఆలం చొరవతో ములుగు జిల్లాకు ప్రత్యేక క్లూస్ టీంను మంగళవారం ఏర్పాటు చేశారు. వారికీ ఫింగర్ ప్రింట్ నిపుణులచే ప్రత్యేక శిక్షణ ఇప్పించి వివిధ కేసులలో కీలకమైన ఆధారాలైన వేలి ముద్రలు, డీఎన్ఏ నమూనాలు అయిన రక్తం, జుట్టు, గోర్లు వంటి వాటిని ఎలా జమచేయాలి, ఫోరెన్సిక్స్ ల్యాబ్ కి ఎలా పంపాలి అనే దానిపై, ప్రత్యక్ష పరిస్థితుల్లోత క్రైమ్ సీన్‌లో ఆధారాలను ఎలా సేకరించాలనే అంశంపై శిక్షణ ఇప్పించారు. శిక్షణ అనంతరం ములుగు జిల్లా క్లూస్ టీం ఎస్పీ ముందు క్లూస్ టీం కిట్‌లోని వివిధ పరికరాలు ఉపయోగం వివరించారు. ఆధారాలు ఎలా సేకరించాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. అనంతరం ఎస్పి జిల్లా క్లూస్‌టీంను అభినందించారు.

నెలవారి నేర సమీక్ష

నెలవారి నేర సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలం కీలక అంశాలను చర్చించారు. తీవ్రమైన కేసుల పునర్ సమీక్ష ఎస్సీ, ఎస్టీ, పోక్సో చట్టాలపై సమీక్ష, మూడు నెలలు కన్నా పైబడి ఉన్న కేసుల పురోగతి ప్రధాన కూడళ్ళు, ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు, రాబోయే ఎన్నికల కోసం సన్నద్ధం, సైబర్ నేరాల పట్ల అవగాహన డాక్యుమెంటేషన్, చార్జ్ షీట్ నమోదు విధానం, కేసుల దర్యాప్తు లోపాలు వాటి పరిష్కార మార్గాలు వివిధ అగ్నిమాపక పరికరాలు వాటి యొక్క లాభాలు, నకిలీ విత్తనాలు, వాటిని అడ్డుకట్ట వేయుటకు తీసుకోవాల్సిన కార్యాచరణ, గుడుంబా నల్లబెల్లం వంటి వాటిని నిరోధించడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ఓఎస్‌డీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి డిసిఆర్బి సుభాష్ బాబు, డిఎస్పి నలువాల రవీందర్, సిఐ స్పెషల్ బ్రాంచ్ శ్రీనివాస్, ములుగు సిఐ రంజిత్ కుమార్, సిఐ పస్రా శంకర్, ఏటూ రునాగారం సిఐ రాజు, వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, ఎస్ఐ పస్రా కరుణాకర్ రావు, మంగపేట ఎస్ఐ తాహీర్ బాబా, వెంకటాపూర్ ఎస్ఐ తాజుద్దీన్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతిరావు, ములుగు ఎస్ఐ పవన్ కుమార్, కన్నాయి గూడెం ఎస్ఐ సురేష్, వాజీడు ఎస్ఐ అశోక్, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



నవతెలంగాణ -మహాముత్తారం

కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా మహాముత్తారం మండలం ప్రేమ్‌నగర్ గ్రామంలో అడవీముత్తారం ఎస్సై సుధాకర్ దాసరి స్పెషల్ పార్టీ బృందంతో కార్డెన్ సెర్చ్ నిర్వహించి గ్రామంలోని గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. గుడుబా పానకం ధ్వంసం చేసి 600 లీటర్ల బెల్లం పానకాన్ని పారబోశారు. ఎవరైనా గుడుంబా పెట్టి అమ్మినట్టయితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. ప్రజలు, యువత గుడుంబా, గుట్కా, గేమింగ్, గంజాయి అటువంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమాదాస్పద వ్యక్తులు సంచరించినట్లయితే వారి వివరాలు పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఎవరు మావోయిస్టులకు సహకరించకూడదని, సహకరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎండాకాలం దృష్ట్యా ప్రజలు వ్యవసాయ పనులు ఎండ రాకముందుకే ముగించుకోవాలని, చాలినంత నీరు తాగాలని వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఫీజులపై స్పష్టత ఇవ్వాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్మరణ్ , రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఫీజులపై స్పష్టత ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ్, కుమ్మరి రాజులు డిమాండ్ చేశారు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పేర్లతో జిల్లా బ్రాంచీల పేర్లతో అనుమతి లేకున్నా కానీ నూతన పాఠశాలలు ప్రారంభిస్తున్నారన్నారు. మండల జిల్లా అధికారులు స్పందించి బ్రాంచిల పేర్లతో ప్రారంభిస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకొని మూసివేయాలన్నారు. అనుమతి లేకున్నా కానీ ముందస్తు అడ్మిషన్లు చేస్తూ లోడింగ్ పెడుతున్న కాని కనీసం జిల్లా అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమన్నారు. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యార్థుల దగ్గర్నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫాం, బుక్స్ తీసుకోవాలని మెసేజ్‌లు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడంతో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీలు వేసి ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. విద్యార్థుల వద్ద డొనేషన్ పేరిట రూ.15000 నుండి రూ.25000 వసూలు చేస్తున్నారని, ఒక విద్యార్థికి దాదాపు రూ.70000 నుండి రూ.80000 తీసుకుంటున్నా కానీ విద్యా శాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పాఠశాలలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నర్సాపురం బోరు గ్రామం శివారు గౌరారం వాగు గోదావరి మూలమలుపు వద్ద గుర్తు తెలియని మృతదేహంను మంగళవారం గ్రామస్తులు గుర్తించారు. 30 నుండి 35 సంవత్సరాల వయసున్న యువకుడు వాగునీటిలో ఒడ్డుకు చనిపోయి ఉండగా గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. పంచాయతీ సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు పురుగుల మందు తాగి చనిపోయాడా లేక ఎవరైనా హత్య చేసి ఇక్కడ పడేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. గుర్తు తెలియని శవం ఎవరిదనే విషయం తెలియాల్సి ఉంది.

నేడు బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

నేడు సాయంత్రం 4గంటలకు ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఇంచార్జ్ గా వ్యవహరించి కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసి తిరిగి మంథని నియోజకవర్గంలోని కాటారం మండలానికి విచ్చేయుచున్న సందర్భంగా మల్హర్ మండలం నాగులమ్మ గుడి నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాగత కార్యక్రమం, భారీ బైక్ ర్యాలీ ఉందని విజయవంతం చేయాలనిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్‌ఖాన్, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వెంకటరమణలు కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు అన్ని విభాగాల నాయకులు మండలంలోని అన్ని గ్రామాల యూత్ నాయకులు బైకులతో రావాలని కోరారు.



జడ్పీటీసీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలకేంద్రంలో ఇటీవల వడదెబ్బతో మృతిచెందిన ఎండి ఉమర్ కుటుంబానికి జడ్పీటీసీ తుమ్మల హరిబాబు సోమవారం పరామర్శించి 4000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఉమర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఆదుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కీర్తి రవి, చల్లా శ్రీను, మునిగాల వెంకన్న, ఎండి.ఫక్రుద్దీన్, తుమ్మల శివ, ప్రకాష్‌రెడ్డి, కనకయ్య, గూడూరు శ్రీనివాసరావు, భగవాన్ రెడ్డి, ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన దానవేని తిరుపతికి శ్రీలక్ష్మీనరసింహ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. యూనియన్ అధ్యక్షుడు సహోదర్, ప్రధాన కార్యదర్శి జెట్టి రమేష్‌ల ఆధ్వర్యంలో నాయకులు తిరుపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.13 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తాత రాజ్ కుమార్, పర్లపెల్లి నరేష్, బుట్టి ఉపేందర్, భోగం అశోక్, చిక్కుల నరేష్, జెట్టి సురేష్, బుట్టి కుమార్, అన్నరాజు, బోడ అమరేందర్, వేముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో కైలాపూర్ గ్రామ శివారు శాంతినగర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు నీలాంబరం, సాద రఘు, ప్రశాంత్, నరసయ్య, రమేష్, సారయ్య ప్రభాకర్, తిరుపతి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

నవతెలంగాణ-మహాదేవపూర్

పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత కావాలని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. ప్రజల్లో పరిశుభ్రతపై విప్లవం రావాలని, ఒక మార్పు కోరుకునే విధంగా ఆలోచన చేయాలన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో పరిసరాల శుభ్రత కార్యక్రమం మంగళవారం నాటికి 17వ రోజు కొనసాగింది. నేతకాని వాడ బైపాస్‌రోడ్డులో పనులు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు, డ్రైనేజీలోని వ్యర్థాలు, రోడ్డుపై చేరిన మట్టిని తొలగించి, వీధులను శుభ్రం చేశారు. ఆదర్శవంతమైన గ్రామానికి పరిశుభ్రతలో మహాదేవపూర్ స్ఫూర్తినివ్వాలని కలతో పనిచేస్తున్నామన్నారు. రోజువారీ జీవనశైలిలో పరిశుభ్రత కూడా ఒక భాగం కావాలని, ఇల్లు-వాకిలి శుభ్రం చేసుకున్నట్లు ఇంటి చుట్టూ పరిసరాలు ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. వారానికి ఒక గంట సమయం పరిశుభ్రతకు ఇవ్వాలన్నారు. ఇల్లు ఎంత ముఖ్యమో పరిసరాల శుభ్రత అంతే ముఖ్యమని ప్రచారం చేస్తున్నామన్నారు. స్వచ్ఛ మహాదేవపూర్ కల సాకారం దిశగా అడుగులు వేయాలన్నదే మాపనులు ఉంటాయని, ప్రజలు ఆదిశగా ఆలోచించాలన్నారు. ఊరు బాగుకోసం కూడా ఆలోచించడమంటే తన కుటుంబం మేలుకోసమేనని భావించాలన్నారు. చిరు ఆలోచనతో ఈకార్యక్రమం మొదలైన అద్భుతమైన ఫలితాలనిస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ గ్రామ కార్యదర్శి సమ్మయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్, నాయకులు దుర్గం పోచయ్య, వెంకటి, పారిశుధ్య కార్మికులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

మాతృ మరణాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లలోని తన చాంబర్‌లో 2022-23లో కాన్పు సమయంలో మరణించిన మాతృమూర్తులపై వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో 5 మంది మరణించడం జరిగిందని, దీనికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఆసుపత్రి ఏర్పాటు చేసుకున్నామని, వైద్య రంగంలో ప్రభుత్వ పరంగా నూతన వైద్య నియామకం, సౌకర్యాలు కల్పన చేసినప్పటికీ 5గురు మహిళలు చనిపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణీల ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ 100 శాతం చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీ 3 సార్లు తప్పనిసరిగా ఏఎన్‌సీ చెకప్ చేసుకునేలా క్షేత్రస్థాయిలో ఆశా, ఏఎన్ఎంలు పని చేయాలన్నారు. మాతృ మరణాలకు సంబంధించి నిర్లక్ష్యం వహించిన ఏఎన్ఎం, సూపర్ వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీఎంహెచ్ఓను ఆదేశించారు. జిల్లాలో గత సంవత్సరం కాలంలో 5 మరణాలు సంభవించడం చాలా బాధాకరమని, జిల్లా వ్యాప్తంగా గర్భిణీల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెన్సిటివ్ కేసులను గుర్తించి అవసరమైన వైద్య చికిత్స అందించాలని తెలిపారు. కేసీఆర్ కిట్, ఆరోగ్య లక్ష్మి, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, అమ్మ ఒడి వాహనాలు , మాతా శిశు సంరక్షణ ఆసుపత్రులు వంటి అనేక చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవిష్యత్తులో జిల్లాలో మాత మరణాలు సంభవించకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా ఏఎన్‌సీ చెకప్ 3 సార్లు చేయాలని, క్రిటికల్ కేసులను గుర్తించి ప్రత్యేక వైద్య చికిత్స అందించాలన్నారు. గర్భిణీలను క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఫాలోఫ్ చేయాలని, రెగ్యులర్‌గా మందులు వాడకం, పౌష్టికాహారం తీసుకోవడం వంటి పర్యవేక్షించాలని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ , డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కొమ్మురయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉమాదేవి, వైద్యాధికారులు, సంబంధిత ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనలో సమన్వయం అవసరం

ఆర్డిఓ కుతాటి రమాదేవి



నవతెలంగాణ- ములుగు

ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ లెవెల్ అధికారులు, రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్ల సమన్వయం అవరమని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఆర్డిఓ కుతాటి రమాదేవి తెలిపారు. మంగళవారం ములుగు తాహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 109-ములుగు నియోజకవర్గ జిల్లా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బూత్‌లెవల్ అధికారుల వివరాల జాబితాను, ఓటరుగా నమోదుకై అభ్యర్థనలు, అభ్యంతరాలు, ఓటరు జాబితాలో సవరణలకై అభ్యర్థనలు(దావాలు, అభ్యంతరాలు) జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించి వారి అభిప్రాయాలను, అభ్యంతరాలను కోరారు. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమతమ బూత్‌లెవెల్‌అధికారి, సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు), ఓటరు నమోదు అధికారి (రెవెన్యూ డివిజనల్ అధికారి) వద్ద ఓటరు జాబితాలో సరి చూసుకోవాలన్నారు. కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం-6 పెట్టుకోవాలని , ఓటరు జాబితాలో గల ఓటర్ల వివరాల సవరణలు ఫారం-8 పెట్టుకోవాలని, 109 ములుగు నియోజకవర్గంలోని ఓటర్లకు తెలిపారు. ఈకార్యక్రమంలో ములుగు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, డిటి ఎలక్షన్ కె.విజయకుమార్, సీనియర్ సహాయకులు వి.మనోహర్ ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కారం రాజేందర్

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవిచందర్



నవతెలంగాణ- ములుగు

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో మంగళవారం పత్తిపల్లీ యూత్ కాంగ్రెస్ కమిటీనిఎన్నుకోన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా కారం రాజేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మూడ్ రవీందర్, ఉపాధ్యక్షులుగా కుక్కల రమేష్, దయ్యం శివయూత్ కోఆర్డినేట్ గా పోరిక రాజుకుమార్, ప్రధాన కార్యదర్శి ధరావత్ తిరుపతి, నిమ్మల భాస్కర్, కారం రాజేందర్, సోషల్ మీడియా ఇంఛార్జిగా పోరిక రాజేందర్, గద్దల సునీల్, ఇనుముల నవీన్, సభ్యులను ఎన్నుకోన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ.చాంద్‌పాషా, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ళ భరత్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు అర్శం రఘు, పత్తిపల్లి గ్రామ అధ్యక్షుడు ధరావత్ సారయ్య, సీనియర్ నాయకులు పార్శ సారంగం, గద్దల వెంకటస్వామి, కారం రాంబాబు, కారం చంద్రయ్య, కారం నర్సయ్య, పోరిక బాలు, గుండారపు చిన్న కొమురయ్య, జూపాక రాములు, ఎనగందుల సతీష్, పోరిక బద్రు, కారం సారయ్య, మనుగొండ లింగయ్య, వేములపల్లి రాజన్న, నాగావత్ ప్రతాప్, దాసరి మహేందర్‌లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

వైద్యుడు కారం నిఖిల్



నవతెలంగాణ-మంగపేట

ప్రజలు పరిసరాల శుభ్రతపై దృష్టి సారించి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బ్రాహ్మణపల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యుడు కారం నిఖిల్ అన్నారు. మంగళవారం అకినేపల్లి మల్లారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిం చారు. గ్రామంలో పెరుగుతున్న జ్వరాల దృష్ట్యా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వైరల్ ఫీవర్ కేసుల నమోదు అవుతున్న తరుణంలో ప్రతిరోజు గ్రామాల్లో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు సందర్శించినప్పుడు పరీక్షలు చేసి తీవ్రతను బట్టి స్థానిక ఆసుపత్రికి వచ్చి వైద్యం పొందాలన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి చర్యలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటా దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. హెల్త్ ఎడ్యుకేటర్ జయశ్రీ, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసింహరావు, హెల్త్ అసిస్టెంట్ మెయిల్, ఎల్టీ పోదెం రవి, ఏఎన్ఎం సోమలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలను తహసీల్దార్ తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం తహసీల్దార్ పి రమాదేవి వచ్చే నెలలో జరగనున్న గ్రూప్-4 రాత పరీక్ష కోసం తనికీ చేశారు. పాఠశాలలోని గదులను పరిశీలించారు. సిబ్బంది పాల్గొన్నారు